RNI No.TELTEL/2005/16755
# ప్రజాబలం
PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 09 జూన్ 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:8

# రాబోయే 24 నెలలు అభివృద్ధికే అంకితం

## తెలంగాణకు కేంద్ర నిధులపై బీజేపీ ఎంపీలను ప్రశ్నించిన సీఎం



రంగారెడ్డి జిల్లా. హైదరాబాద్ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నాం: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి.

దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న ఆరు ప్రధాన మహానగరాల్లో హైదరాబాద్ ఒకటని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నగర అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

సోమవారం మియాపూర్‌లో నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

దేశంలోని ఢిల్లీ, ముంబై, బెంగుళూరు, కలకత్తా, చెన్నై, హైదరాబాద్ నగరాలే దేశ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఇతర మహానగరాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఉదహరిస్తూ, ఢిల్లీలో కాలుష్యం, ముంబైలో వర్షాకాల ముంపు, బెంగుళూరు, చెన్నై, కలకత్తాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించిన కారణం ఇదే

హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నగరాన్ని మూడు కార్పొరేషన్లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. పోలీస్, మున్సిపల్ శాఖల మధ్య సమన్వయం మెరుగుపడేలా పరిపాలనా సరిహద్దులను నిర్ణయించామని చెప్పారు. జెండాలు, ఎజెండాలకు అతీతంగా నగరాభివృద్ధికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

విద్య, గృహ నిర్మాణం, మహిళా సాధికారతకు ప్రాధాన్యం

పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారాన్ని అందిస్తున్నామని చెప్పారు.

మహానగరంలో లక్ష LIG, MIG ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని, గతంలో రాజీవ్ గృహకల్ప తరహాలో ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలకే సమీపంలో గృహాలు నిర్మించి అందిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి విముక్తం చేసి పేదల గృహ నిర్మాణానికి వినియోగిస్తామని తెలిపారు.మహిళల సంక్షేమం కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఇందిరా మహిళా శక్తి ద్వారా 150 వాణిజ్య స్టాల్స్ మహిళలకు కేటాయించినట్లు చెప్పారు. మహిళలను పెట్రోల్ బంకుల యజమానులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

మెట్రో విస్తరణ, అంతర్జాతీయ బస్ టెర్మినల్

విశ్వనగరంగా ఎదగాలంటే అందుకు తగిన మౌలిక వసతులు అవసరమని పేర్కొంటూ మెట్రో రెండో దశ విస్తరణ పనులు చేపడుతున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. గాజులరామారంలో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్ నిర్మించనున్నట్లు ప్రకటించారు. మూడు నెలల్లో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

తెలంగాణకు కేంద్ర నిధులపై బీజేపీ ఎంపీలను ప్రశ్నించిన సీఎం

తెలంగాణ నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలు రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో ఎందుకు చొరవ చూపడం లేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి తెలంగాణ అభివృద్ధికి అవసరమైన నిధుల సాధనలో ముందుండాలని సూచించారు.

గుజరాత్‌లో సబర్మతి నది అభివృద్ధిని ప్రశంసించే వారు, తెలంగాణలో మూసీ నది అభివృద్ధి కార్యక్రమాలను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని కోరారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధం

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన, కేంద్రంలోని పన్నెండేళ్ల బీజేపీ పాలన, ప్రస్తుతం 30 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై బహిరంగ చర్చకు సిద్ధమని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఎవరు రాష్ట్రానికి ఎంత అభివృద్ధి చేశారో, ఎన్ని నిధులు తెచ్చారో ప్రజల ముందే చర్చిద్దామని అన్నారు.

రాబోయే 24 నెలలు అభివృద్ధికే అంకితం

రాష్ట్ర ప్రభుత్వం రాబోయే 24 నెలలు పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలపైనే దృష్టి సారిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా హైదరాబాద్ నగరాన్ని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి ప్రసంగంలోని ముఖ్యాంశాలు

దేశ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్న ఆరు ప్రధాన మహానగరాల్లో హైదరాబాద్ ఒకటి.

భవిష్యత్ అవసరాల దృష్ట్యా హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించాం.

మిగతా 2లో

# విశాఖ స్టీల్ ప్లాంటులో ఘోర ప్రమాదం..

**విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద స్థలాన్ని సందర్శించిన హోంమంత్రి అనిత**
**హాట్ మెటల్ పడి ఎనిమిది మంది సజీవ దహనం**
**హాట్ మెటల్ ల్యాడిల్స్ కిందపడి సజీవదహనం**
**స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో చోటుచేసుకున్న ఘటన**
**పలువురికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు**
**మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన**



విశాఖపట్నం స్టీల్ ప్లాంటులో సోమవారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది కార్మికులు సజీవ దహనం కాగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2 విభాగంలో ఈ విషాదం ఘటన చోటుచేసుకుంది.స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో కన్వేయర్ ద్వారా హాట్ మెటల్ (మరుగుతున్న ఉక్కు ద్రవం) ఉన్న ల్యాడిల్స్‌ను తరలిస్తుండగా అవి ఒక్కసారిగా కుప్పకూలాయి. దీంతో అత్యధిక ఉష్ణోగ్రత వద్ద ఉన్న ఉక్కు ద్రవం... కింద పనిచేస్తున్న కార్మికులపై పడింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు అక్కడికక్కడే మృతి చెందగా, సమీపంలో ఉన్న మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, ప్లాంటు అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమిస్తున్నారు. ఈ ఊహించని దుర్ఘటనతో స్టీల్ ప్లాంటులో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి గల ప్రాథమిక కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు.

## పెళ్లికి ముందు లైంగిక సంబంధాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు



## అన్నదాతలకు ముఖ్యమంత్రి రేవంత్ శుభాకాంక్షలు

హైదరాబాద్ వానాకాలం వ్యవసాయానికి శ్రీకారం చుట్టే మృగశిర కార్తె ప్రారంభమవుతున్న ఈ శుభ సందర్భంలో అన్నదాతలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయం పండుగగా, తొలకరి పలకరింపు రైతులు, రైతు కూలీల ఇళ్లల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆకాంక్షించారు.

వాతావరణ శాఖ, రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచనలను పరిగణలోకి తీసుకుని రైతులు పంటలకు సిద్ధం కావాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో వేగంగా వస్తున్న మార్పులు, కొన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ముందస్తు అంచనాలను దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్ సాగుకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి రైతాంగాన్ని కోరారు.

కొన్ని పరిమితమైన పంటల సాగుపైన దృష్టి సారించడం వల్ల పప్పుధాన్యాలు, వేరుశనగ, పెసలు, మినుములు, నువ్వులు వంటి పంటలను దిగుమతి చేసుకోవలసిన పరిస్థితులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

ఇలాంటి సమస్యలను అధిగమించడంతో పాటు వరుసగా ఒకే పంటను సాగు చేయడం వల్ల నేల సారం తగ్గి తెగుళ్ల సమస్యలు కూడా పెరుగుతున్నాయని, వ్యవసాయ శాఖ సూచనలకు అనుగుణంగా పంట మార్పిడి వల్ల నేల సారం పెరగడమే కాకుండా దీర్ఘకాలంలో అధిక దిగుబడులు అందించే పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ మృగశిర కార్తె అన్నదాతలకు శుభారంభం కావాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పుష్కలమైన పంటలు పండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## నిట్ట నిలువునా చీలిన తృణమూల్



కోల్ కత్తా జూన్ 8, (న్యూస్ పల్స్)పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి జాతీయ రాజకీయాల్లో ఊహించని కోలుకోలేని దెబ్బ తగిలింది. బెంగాల్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసిన కొద్ది రోజుల వ్యవధిలోనే, ఇప్పుడు ఆ పార్టీ పార్లమెంటరీ వింగ్‌లోనూ భారీ చీలిక స్పష్టమైంది. టీఎంసీకి చెందిన దాదాపు 20 మంది లోక్‌సభ సభ్యులు తాము కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అధికారికంగా లేఖ రాశారు. ఈ తిరుగుబాటుకు నేతృత్వం వహించిన సీనియర్ టీఎంసీ ఎంపీ, బారాసత్ నియోజకవర్గ ప్రతినిధి కాకోలి ఘోష్ దస్తీదార్ ఢిల్లీలో మీడియాకు ఈ సంచలన వివరాలను వెల్లడించారు. 20 మంది లోక్‌సభ ఎంపీలం ఎన్డీయే కూటమికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. ఈ మేరకు మా నిర్ణయాన్ని స్పీకర్ ఓం బిర్లాకు లేఖ ద్వారా తెలియజేసాం అని ఆమె ప్రకటించారు. బెంగాల్ ఎన్నికల ఫలితాల తర్వాత దేశంలో మారుతున్న రాజకీయ పరిణామాలను తాము అంగీకరిస్తున్నామని, తమ భవిష్యత్తు రాజకీయ పంథా ఎన్డీయేతోనే సాగాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం లోక్‌సభలో తృణమూల్ కాంగ్రెస్‌కు 28 మంది ఎంపీల బలం ఉంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం అనర్హత వేటు పడకుండా లోక్‌సభలో అధికారికంగా చీలిక తెచ్చి ప్రత్యేక గ్రూపుగా ఏర్పడాలంటే కనీసం మూడింట రెండొంతుల మంది అంటే.. 19 మంది ఎంపీల మద్దతు అవసరం. ఇప్పుడు కాకోలి ఘోష్ దస్తీదార్ నేతృత్వంలోని అసంతృప్త గ్రూపులో సరిగ్గా 20 మంది ఎంపీలు ఉండటంతో చట్టపరమైన ఇబ్బందులు లేకుండా వీరంతా ఎన్డీయే వైపు మొగ్గు చూపినట్లు స్పష్టమవుతోంది. ఈ ఎంపీలంతా కలిసి అభిషేక్ బెనర్జీని తమ పార్లమెంటరీ పార్టీ నేత పదవి నుండి తొలగించి, విడిగా కూర్చోవడానికి అనుమతించాలని స్పీకర్‌ను కోరనున్నారు.ఒకవైపు తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ ఢిల్లీలో జరుగుతున్న ఇండియా కూటమి సమావేశానికి హాజరైన సమయంలోనే, ఆమెకు తెలియకుండా ఈ 20 మంది ఎంపీలు ఢిల్లీలోని ఒక రహస్య ప్రదేశంలో సమావేశమై ఈ ఆపరేషన్‌ను పూర్తి చేశారు. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లోపించిందని, కేవలం జూనియర్ నేతలకు, కొద్దిమందికే ప్రాధాన్యత ఇస్తూ సీనియర్లను అవమానిస్తున్నారని తిరుగుబాటు నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే రాజ్యసభ ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్ తన పదవికి, పార్టీకి రాజీనామా చేయగా, ఆ మంటలు ఇప్పుడు లోక్‌సభ ఎంపీల దాకా పాకాయి. ఈ పరిణామాలపై తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత సౌగతా రాయ్ స్పందిస్తూ, కొందరు ఎంపీలు విడిగా సమావేశమైన మాట వాస్తవమేనని, అయితే వారు ఏం చర్చించారనేది వారికే తెలియాలని వ్యాఖ్యానించారు. బీజేపీ నేతలు తమను కూడా సంప్రదించారని, కానీ ఈ వయసులో తాను పార్టీ మారే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. కాగా, కాకోలి ఘోష్ దస్తీదార్ గత కొద్దిరోజులుగా పార్టీలోని కొందరు నేతల ప్రవర్తనపై, ముఖ్యంగా ఎంపీ కల్యాణ్ బెనర్జీ దురుసుతనంపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తూ పార్టీ అంతర్గత పదవులకు రాజీనామా చేశారు. బెంగాల్ అసెంబ్లీలో ఇప్పటికే 58 మంది ఎమ్మెల్యేలు చీలిపోయి రితబ్రత బెనర్జీ నేతృత్వంలో విడిగా ప్రతిపక్ష హోదాను క్లెయిమ్ చేస్తుండగా, ఇప్పుడు పార్లమెంట్‌లోనూ 20 మంది లోక్‌సభ సభ్యులు చేజారిపోవడం మమతా బెనర్జీ రాజకీయ జీవితంలోనే అతిపెద్ద సంక్షోభంగా మారింది.

# ప్రజాబలం

09 జూన్ 2026 మంగళవారం


## డిజిటల్ తో పాటు క్యాష్ ట్రాన్సక్షన్స్...

పెద్ద నోట్ల రద్దు తర్వాత దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. అయితే చాలామంది ఆర్థికవేత్తలు డిజిటల్ చెల్లింపుల వల్ల నగదు లావాదేవీలు చాలా వరకు తగ్గిపోయాయని.. మామూలు టీ షాప్ నుంచి కార్పొరేట్ హోటల్ వరకు అన్నింట్లోనూ డిజిటల్ విధానంలో చెల్లింపులు జరుగుతున్నాయని చెబుతున్నారు. కానీ డిజిటల్ యుగంలో కూడా పాత పరిస్థితే ఉంది. చదువుతుంటే ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇదే విధంగా ఉంది. ఇప్పటి కాలంలో డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. అలాగని నగదు చెల్లింపులు తగ్గుముఖం పట్టలేదు. దేశంలో చలామణి అవుతున్న నగదు లెక్కలు ఇదే విషయాన్ని తేడా తెలియచేస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 10 సంవత్సరాల కాలంలో ఇది మూడు రెట్లు పెరిగింది. 2017 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా నగదు చలామణి 13 లక్షల కోట్లు ఉండేది.. 2026 ఆర్థిక సంవత్సరానికి అదేకంగా 41 లక్షల కోట్లకు పెరిగింది. ఇదే సమయంలో ఏటీఎం నెట్వర్క్ మాత్రం దారుణంగా పడిపోయింది. 2023లో 2.19 లక్షలకు పైగా ఏటీఎం యంత్రాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 2.09 లక్షలకు పడిపోయింది. నగదు ఉపసంహారణలు కూడా 32.6 లక్షల కోట్ల నుంచి 28.6 లక్షల కోట్లకు పడిపోయాయి. ఏటీఎంల సంఖ్య పడిపోవడంతో నగదును ఉపసంహరించుకోవడానికి చాలామంది ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకుల నుంచి ఏటీఎంలోకి వచ్చే నగదు పడిపోయిందని తెలుస్తోంది.. మార్చి, ఏప్రిల్ నెలల్లో.. మన దేశ వ్యాప్తంగా ఏటీఎంలో స్టోర్ చేసేందుకు 94 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. మార్చి నెలలో 61 వేల కోట్లు.. ఏప్రిల్ నెలలో 54 వేల కోట్లు మాత్రమే సమకూర్చారు. ఇక కేంద్రీకృత బ్యాంకు నివేదిక ప్రకారం గడిచిన నెల 22 నాటికి దేశంలో మొత్తం 42.54 లక్షల కోట్ల నగదు చలామణిలో ఉందని తెలుస్తోంది. ఇక ఏటీఎం లావాదేవీలు గత ఏడాదితో పోల్చి చూస్తే 10.4% తగ్గింది. ప్రజలు డిజిటల్ చెల్లింపుల వైపు ఆసక్తి చూపిస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం విచిత్రంగా ఉంది. డిజిటల్ తో పాటు నగదు లావాదేవీలు కూడా ప్రజలు నిర్వహిస్తున్నారు. అందువల్ల క్యాష్ స్పెక్యులేషన్ కూడా విపరీతంగా ఉంది. అయితే వచ్చే రోజుల్లో ఇది తగ్గే అవకాశం ఉంటుందా.. పెరుగుతుందా.. అనే విషయాలను ఇప్పుడే చెప్పలేమని ఆర్థిక నిపుణులు అంటున్నారు. రతదేశంలో ప్రస్తుతం నగదు వ్యవహారాలకంటే డిజిటల్ చెల్లింపులే ఎక్కువగా మారాయి. కిరాణం షాపు నుంచి పెద్ద పెద్ద చెల్లింపులు ఆన్ లైన్ లోనే జరుగుతున్నాయి. అయితే డిజిటల్ చెల్లింపులు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, నగదు వినియోగం మాత్రం తగ్గడం లేదని కొన్ని నివేదికలను బట్టి తెలుస్తోంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం.. గత పదేళ్లలో చలామణిలో ఉన్న నగదు విలువ దాదాపు మూడు రెట్లు పెరిగింది. దీంతో దేశ ఆర్థిక వ్యవస్థలో నగదుకు ఎంత ప్రాధాన్యం ఉందో తెలుస్తోంది. ఆర్ బీఐ లెక్కల ప్రకారం 2017 ఆర్థిక సంవత్సరంలో దేశంలో చలామణిలో ఉన్న నగదు విలువ సుమారు రూ. 13 లక్షల కోట్లు. అయితే 2026 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది రూ. 41 లక్షల కోట్లకు చేరింది. యూపీఐ, మొబైల్ వాలెట్లు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ చెల్లింపు పద్ధతులు విస్తృతంగా అందుబాటులోకి వచ్చినప్పటికీ నగదు అవసరం తగ్గకపోవడం విశేషం. ఒకవైపు నగదు చలామణి పెరుగుతుండగా.. మరోవైపు ఏటీఎం నెట్‌వర్క్ క్రమంగా తగ్గుతోంది. 2023లో దేశవ్యాప్తంగా 2.19 లక్షలకు పైగా ఏటీఎంలు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య సుమారు 2.09 లక్షలకు పడిపోయింది. బ్యాంకులు నిర్వహణ ఖర్చులు తగ్గించడం, డిజిటల్ లావాదేవీలపై ఎక్కువ దృష్టి పెట్టడం వంటి కారణాలు దీనికి ప్రధానంగా చెప్పబడుతున్నాయి. ఇదే సమయంలో ఏటీఎంల ద్వారా నగదు ఉపసంహరణలు కూడా క్రమంగా తగ్గుతున్నాయి. 2023లో ఏటీఎంల నుంచి సుమారు ?32.6 లక్షల కోట్ల నగదు ఉపసంహరించగా, ప్రస్తుతం అది ?28.6 లక్షల కోట్లకు తగ్గింది. అంటే ప్రజలు నగదును పూర్తిగా వదిలేయకపోయినా, అవసరమైనప్పుడు మాత్రమే తీసుకుంటూ రోజువారీ లావాదేవీలకు డిజిటల్ పద్ధతులను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థమవుతోంది. యూపీఐ విప్లవం భారత ఆర్థిక వ్యవస్థలో పెద్ద మార్పును తీసుకొచ్చింది.

చిన్న టీ దుకాణం నుంచి పెద్ద వ్యాపార సంస్థల వరకు క్యూ ఆర్ కోడ్ చెల్లింపులు సాధారణమయ్యాయి. దీంతో చిన్న మొత్తాల కోసం లకు వెళ్లాల్సిన అవసరం తగ్గిపోయింది. ఫలితంగా ఏటీఎలల వినియోగం తగ్గినా, అత్యవసర పరిస్థితులు, గ్రామీణ ప్రాంతాలు, చిన్న వ్యాపార లావాదేవీల కోసం నగదు డిమాండ్ మాత్రం కొనసాగుతోంది.

## పెళ్లికి ముందు లైంగిక సంబంధాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

**కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన గాజుల తిరుపతి కేసులో సుప్రీం తీర్పు**

**పెళ్లికి ముందు మేజర్లు ఇష్టపూర్వకంగా సంబంధం పెట్టుకుంటే తప్పుకాదన్న కోర్టు**

**మారుతున్న కాలంలో ఇది సాధారణమైందన్న అత్యున్నత న్యాయస్థానం**

**దీని ఆధారంగా క్యారెక్టర్‌ను తప్పుబట్టలేమన్న కోర్టు**

**ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆదేశం**

ఇద్దరు మేజర్లు ఇష్టపూర్వకంగా పెళ్లికి ముందే శారీరక సంబంధం పెట్టుకుంటే.. దాని ఆధారంగా వారి ప్రవర్తన లేదా క్యారెక్టర్‌ను తప్పుబట్టలేమని సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. పరస్పర అంగీకారంతో సాగిన ఇలాంటి సంబంధాలను చట్టం ఏమాత్రం నిషేధించలేదని స్పష్టం చేసింది.

తెలంగాణకు చెందిన గాజుల తిరుపతి అనే అభ్యర్థి కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. అయితే పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడంటూ 2014లో అతనిపై ఓ యువతి క్రిమినల్ కేసు పెట్టింది. ఆ తర్వాత 2015లో లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాలు రాజీకొచ్చాయి. ఈ పాత కేసును కారణం చూపిస్తూ తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ అతని ఉద్యోగాన్ని రద్దు చేసింది. దీనిపై సదరు అభ్యర్థి సుప్రీంకోర్టును ఆశ్రయించాడు.

ఈ కేసును విచారించిన జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం.. పోలీసు బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబట్టింది. మారుతున్న సామాజిక పరిస్థితుల్లో పెళ్లికి ముందే ప్రేమించుకోవడం, శారీరక సంబంధాలు కలిగి ఉండటం సాధారణంగా మారిందని కోర్టు వ్యాఖ్యానించింది. ఇష్టపూర్వకంగా కలిసి ఉన్నంత మాత్రాన, ఆ తర్వాత వారు పెళ్లి చేసుకోలేదనే ఒకే ఒక్క కారణంతో ఒకరు మరొకరిని మోసం చేశారని అనుకోలేమని స్పష్టం చేసింది. ప్రతి ప్రేమకథా పెళ్లితోనే ముగియాలని నియమం ఏమీ లేదని ధర్మాసనం పేర్కొంది.

లోక్ అదాలత్‌లో కేసు రాజీపడినంత మాత్రాన అభ్యర్థి తన తప్పును ఒప్పుకొన్నట్లు కాదని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. బాధితురాలే స్వయంగా కేసును వెనక్కి తీసుకుని రాజీపడినప్పుడు.. సదరు అభ్యర్థి క్యారెక్టర్ బాలేదంటూ ఉద్యోగానికి అనర్హుడిని చేయడానికి పోలీస్ బోర్డుకు ఎలాంటి హక్కు లేదని తేల్చిచెప్పింది. కేవలం విఫలమైన ప్రేమ బంధాన్ని సాకుగా చూపి ఉద్యోగం నిరాకరించడం పూర్తిగా అన్యాయమని కోర్టు పేర్కొంది.

చివరికి సుప్రీంకోర్టు తెలంగాణ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇచ్చిన రద్దు ఉత్తర్వులను పూర్తిగా కొట్టివేసింది. సదరు అభ్యర్థిని వెంటనే విధుల్లోకి తీసుకుని, తదుపరి బ్యాచ్ కానిస్టేబుళ్లతో పాటు శిక్షణకు పంపాలని ఆదేశిస్తూ హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పునరుద్ధరించింది.

## రాబోయే 24 నెలలు అభివృద్ధికే అంకితం



మొదటి పేజీ తరువాయి

మెట్రో రెండో దశ విస్తరణ పనులు చేపడుతున్నాం.

గాజులరామారంలో 100 ఎకరాల్లో అంతర్జాతీయ బస్ టెర్మినల్ నిర్మాణం.

మహానగరంలో లక్ష LIG, MIG గృహాల నిర్మాణానికి ప్రణాళిక.

యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు.

విద్యార్థులకు పాఠశాల నుంచి ఇంటర్ వరకు అల్పాహార పథకం అమలు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 150 వాణిజ్య స్టాల్స్ కేటాయింపు.

తెలంగాణకు కేంద్ర నిధుల సాధనలో బీజేపీ ఎంపీలు చొరవ చూపాలి.

రాబోయే 24 నెలలు పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలకే అంకితం.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి అరికెపూడి గాంధీ, ప్రభుత్వ సలహాదారులు కార్పొరేషన్ చైర్మన్లు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నార

## మహిళా శక్తి మహాసభకు సర్వం సిద్ధం

**తెలంగాణ మహిళల ఆర్థిక సాధికారతకు మరో చారిత్రక మైలురాయి**

**మహిళా శక్తి మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర మహిళలకు మంత్రులు సీతక్క ,పొన్నం ప్రభాకర్ పిలుపు**




హైదరాబాద్, జూన్ 8: తెలంగాణ మహిళా సాధికారత చరిత్రలో మరో సువర్ణ అధ్యాయానికి హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదిక కానుంది. రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ నిర్వహిస్తున్న "మహిళా శక్తి మహాసభ"కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం సాయంత్రం 4 గంటలకు జరగనున్న ఈ భారీ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 25 వేల మంది మహిళలు హాజరుకానున్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబన, ఉపాధి విస్తరణ, వ్యాపారాభివృద్ధి, నిర్ణయాత్మక భాగస్వామ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా అమలు చేస్తున్న కార్యక్రమాలకు ఈ మహాసభ ప్రతీకగా నిలవనుంది. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆధ్వర్యంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ మహాసభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మహిళా సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను, మహిళల ఆర్థికాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఆయన సభలో వివరించనున్నారు. అదే వేదికపై మహిళా సంఘాలకు ప్రస్తుతం అందుతున్న రూ.5 లక్షల రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచే కీలక నిర్ణయాన్ని ప్రకటించనున్నారు.

సభ సందర్భంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద రూ.500 కోట్ల చెక్కులు, మహిళా సంఘాలు నిర్వహిస్తున్న ఆర్టీసీ అద్దె బస్సుల హైర్ చార్జీల కింద రూ.20.30 కోట్ల చెక్కులు పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా కొత్త బస్సుల కొనుగోలు కోసం టీజీఎస్ఆర్టీసీకి రూ.199 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు.

మహిళా సంఘాల భాగస్వామ్యంతో కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకిచ్చిన 553 బస్సులను ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించ నున్నారు. మహిళల ఆర్థిక భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ వినూత్న నమూనా దేశానికే ఆదర్శంగానిలుస్తుందనిప్రభుత్వం భావిస్తోంది. అలాగే మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలకు ఇప్పటివరకు కలిగిన రూ.10,700 కోట్లకు పైగా ఆర్థిక ప్రయోజనాలను సభలో వివరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మహిళల జీవితాల్లో తీసుకొచ్చిన సానుకూల మార్పులను ప్రజలకు తెలియజేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి మహిళలు తమ సంఘాలకు చెందిన సొంత బస్సుల్లో హైదరాబాద్‌కు చేరుకునేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నారు. తెలంగాణ నలుమూలల నుంచి మహిళా శక్తి ఒకే వేదికపై సమీకృతం కానున్న ఈ మహాసభ, మహిళల ఆర్థిక ప్రగతి ప్రయాణంలో మరో చారిత్రక మైలురాయిగా నిలవనుంది. సోమవారం సాయంత్రం పరేడ్ గ్రౌండ్‌లో సభ ఏర్పాట్లను మంత్రులు దనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. మహిళల రాకపోకలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించే భాగస్వాములుగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతం, ఆర్థిక స్వావలంబన, సూక్ష్మ వ్యాపారాల విస్తరణ, ఉపాధి అవకాశాల పెంపునకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలు ఈ మహాసభలో భాగస్వామ్యం కావాలని, మహిళా ఐక్యత, ఆత్మవిశ్వాసం, ఆర్థిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పే ఈ చారిత్రక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## తిరుమలలో మూడంచెల భద్రతా వ్యవస్థ

తిరుమలలో భక్తుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ టీటీడీ పటిష్టమైన మూడంచెల భద్రతా వ్యవస్థను నిరంతరాయంగా అమలు చేస్తోంది. ప్రతి షిఫ్టులో వందలాది మంది భద్రతా సిబ్బంది చెకింగ్, స్కానింగ్ విధుల్లో అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. ఏదైనా కారణాల వల్ల ఒక భద్రతా అంచె వద్ద గుర్తించబడని మొబైల్ ఫోన్ వంటి నిషేధిత వస్తువులు తదుపరి అంచెలలో గుర్తించి, నిర్దేశిత డిపాజిట్ విధానాన్ని అమలు చేయడం జరుగుతోంది. విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిని గుర్తించి, వారిపై అవసరమైన శాఖాపరమైన చర్యలు కూడా తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తిరుమలలో భద్రతా వైఫల్యం చోటుచేసుకుందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని టీటీడీ స్పష్టం చేస్తోంది. సోమవారం సోషల్ మీడియాలో ఒక భక్తుడు సెల్‌ఫోన్‌తో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోకి ప్రవేశించి, అక్కడి కంపార్ట్‌మెంట్ల దృశ్యాలను చిత్రీకరించి పోస్ట్ చేసినట్లు టీటీడీ దృష్టికి వచ్చింది. అయితే, వాస్తవానికి సదరు భక్తుడు ఆదివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌కు మొబైల్ ఫోన్‌తో వచ్చినప్పటికీ, వివిధ దశల్లో నిర్వహించిన భద్రతా తనిఖీల్లో భాగంగా డౌన్ స్కానింగ్ పాయింట్ వద్ద అతడిని గుర్తించి, భద్రతా సిబ్బంది మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన తిరుమలలో అమలవుతున్న మూడంచెల భద్రతా వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తోందనడానికి నిదర్శనం. అందువల్ల తిరుమలలో భద్రతా వైఫల్యం జరిగిందంటూ నిరాధార ప్రచారం చేయడం, వాస్తవాలకు విరుద్ధంగా సోషల్ మీడియాలో పోస్టులు చేయడం సరికాదని టీటీడీ పేర్కొంది.

# 50 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క విశ్వకర్మకు ప్రతినెల పదివేల రూ: పింఛన్ ఇవ్వాలి

## ప్రభుత్వానికి అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ విజ్ఞప్తి



హైద్రాబాద్ జూన్ 8 : 50 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క విశ్వకర్మకు ప్రతినెల పదివేల రూ: పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వానికి అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి విశ్వకర్మ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే విశ్వకర్మ సమస్యలపైన 50 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క విశ్వకర్మకు ప్రతినెల పదివేల రూ: పింఛన్ ఇవ్వాలని మరియు బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి చెయ్యాలని అలాగే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరుద్యోగ యువతకు విశ్వకర్మ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందజేసి ఆర్థిక తోడ్పాటు ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి ఆవంచ మురళీధర చారి,గౌరవ సలహాదారు కనపర్తి లక్ష్మణ్ చారి, బాలాపూర్ అధ్యక్షుడు సత్యనారాయణ ,నారోజు శివ కుమార్ చారి తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# తెలంగాణా మాదిరిగా -- ఆంధ్రప్రదేశ్ లో పాఠశాలలకు వేసవికాలపు సెలవులు పొడిగించాలి

## విద్యాశాఖామంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి

## విద్యాశాఖామంత్రి కి తెలుగు రాష్ట్రాల యువత అధ్యక్షులు, దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబెర్ కాలపురెడ్డి సాయిబాబా విజ్ఞప్తి

అమరావతి జూన్ 8 :ఎండ తీవ్రత వల్ల విద్యార్థుల ఆరోగ్యాన్ని వారి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వేసవి కాలపు సెలవులను పొడిగించాలనితెలుగు రాష్ట్రాల యువత అధ్యక్షులు, దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబెర్ కాలపురెడ్డి సాయిబాబా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు లేఖ




రాశారు. ఈనెల 11వ తేదీ వరకు మాత్రమే ఎండాకాలపు సెలవులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఆ తరుణం దగ్గర పడుతుంది. కానీ ఎక్కడా కూడా ఎండ తీవ్రత తగ్గకుండా సూర్యుడు విశ్వరూపం చూపిస్తున్నాడు. అలాంటి సమయంలో స్కూళ్లను తరచి విద్యార్థులను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదు. విద్యార్థులు సెలవులు సందర్భంగా కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి తిరిగి రావడంలో, దేవాలయాలకు వెళ్లి తిరిగి రావడంలో, ఎండ తీవ్రత వాళ్ళ పాఠశాలకు సరైన సమయంలో రావడం చాలా కష్టం. కావున విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ విషయాలు దృష్టిలో పెట్టుకొని సెలవులను పొడిగించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. పక్క రాష్ట్రమైన తెలంగాణలో ఇప్పటికే స్కూలు సెలవులు పొడిగించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో కూడా సెలవులను పొడిగించాలని కోరారు.


# రాష్ట్రంలో అన్నిజిల్లాలకంటే అల్లూరి జిల్లా సెన్సెస్ లో మొదటి స్థానం

**జిల్లాలో లక్ష్యానికి మించి 'సెన్సస్' (జనగణన) పూర్తి,**

**111.67 శాతం నమోదుతో రికార్డు.**

**జిల్లా కలెక్టర్ నిషాంతి. టి వెల్లడి,**

**అధికారులకు,సిబ్బందికి అభినందనలు**



అల్లూరి జిల్లా పాడేరు, జూన్ : 08,( రాష్ట్రంలోనే అన్ని జిల్లాల కంటే అల్లూరు జిల్లా అత్యంతంగా మొదటి స్థానంలో నిలవడం,జిల్లాలో జనగణన (సెన్సస్) ప్రక్రియ అత్యంత విజయవంతంగా, లక్ష్యానికి మించి పూర్తయిందని జిల్లా కలెక్టర్ నిషాంతి. టి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా యంత్రాంగం పక్కా ప్రణాళికతో వ్యవహరించడం వల్ల 111.67 శాతం నమోదుతో ప్రక్రియను విజయవంతంగా ముగించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణనకు సంబంధించిన ముఖ్య వివరాలను వెల్లడించారు. లక్ష్యాన్ని మించిన నమోదు, 2011 సెన్సస్ అంచనా జనాభా కంటే ఈసారి ఎక్కువ జనగణన నమోదైందని,జనాభా వివరాలు, జిల్లాలో అంచనా ప్రకారం 6,73,252 మంది ఉండాలని భావించగా... క్షేత్రస్థాయిలో అన్ని హౌసింగ్ బ్లాకులను నిశితంగా పరిశీలించి, అంతకుమించి మొత్తం 7,51,818 మందికి జనగణనను విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. అందుకుగాను విస్తృత అవగాహన కార్యక్రమాలు, జనగణనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో దండోరా (టామ్, టామ్) వేయించడం, వారపు సంతల్లో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా మైకుల్లో ప్రచారం చేయడం, 'కళాజాతా' ప్రదర్శనల ద్వారా విస్తృతమైన ప్రచార కార్యక్రమాలను నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. అధికార యంత్రాంగానికి అభినందనలుఈ సెన్సెస్ కార్యక్రమాన్ని ఇంతటి విజయవంతంగా పూర్తి చేయడానికి రాత్రింబవళ్లు శ్రమించిన జిల్లా అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు."జనగణన ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ (మానిటరింగ్) విజయవంతం చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ వారికి, జిల్లా రెవెన్యూ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు వారికి ప్రత్యేక అభినందనలు. అలాగే క్షేత్రస్థాయిలో అద్భుతంగా పనిచేసిన 11 మంది ప్రత్యేక ఇన్‌చార్జ్ అధికారులు, ఎంపీడీఓలు సూపర్‌వైజర్లు మరియు ఎన్యూమరేటర్లందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా కలెక్టర్. అలాగే భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో అదే జోష్ తో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కూడ పూర్తిచేయాలని అధికారులను, అందుకు

# పల్స్ పోలియో, స్టాప్ డయేరియా, జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 8 కలెక్టరేట్** సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పల్స్ పోలియో, స్టాప్ డయేరియా క్యాంపెయిన్, జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 0–5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. వలస కార్మికులు నివసించే ప్రాంతాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ పనుల ప్రాంతాలు వంటి అధిక ప్రమాద ప్రాంతాలను గుర్తించి అక్కడి



పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని సూచించారు. వర్షాకాలంలో ప్రబలే డయేరియా వ్యాధి నివారణకు గ్రామీణ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జులై నెలలో నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, పురపాలక శాఖల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 22,572 మంది 0–5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయడానికి 312 పోలియో బూత్‌లు, మొబైల్ బృందాలు, ట్రాన్సిట్ పాయింట్లు, అధిక ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అన్ని శాఖల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు.

జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి మాట్లాడుతూ జూన్ 15 నుంచి జూలై 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి 0–5 సంవత్సరాల పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలను పంపిణీ చేస్తారని చెప్పారు. డయేరియా నివారణపై గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

జూలై 13, 20 తేదీల్లో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఈ మాత్రలు అందజేయడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తామని వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా మాస్ మీడియా అధికారి సంపత్, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ, ఎస్సీ సంక్షేమ శాఖల అధికారులు, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి :

## నగర డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య







పెద్దపల్లి, జూన్ 8, ప్రజాబలం ప్రతినిధి : కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, ఆర్ పి లు సమన్వయంతో పని చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని రామగుండం నగర డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 1. 2,3,4, 24,25,26,27,28,29,30,31,32,33, 34 డివిజన్ లకు సంబంధించిన క్లస్టర్ లెవెల్ వార్డు సభ ఎన్ టి పి సి పిటీఎస్ లోని కాకతీయ కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి అర్హులకు అందేలా చూడాలని అన్నారు. నగరాన్ని స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దేక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి ఎం ఎల్ ఏ ,మేయర్ తో సహా వార్డు బాట పట్టడం జరిగిందని అన్నారు. గత రెండు నెలలుగా ఉదయం 6 గంటలనుండి వార్డుల్లో తిరుగుతూ స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. రాబోయే వర్షాకాలంలో ఏ విపత్తు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. సెల్ ఫోన్ కారణంగా పిల్లలు చెడిపోతున్నారని, వ్యసనాల బారిన పడి దారి తప్పుతున్నారని అన్నారు. పోలీస్ అధికారుల సూచనలను తల్లి దండ్రులు సీరియస్ గా తీసుకొని తమ పిల్లలు ఏమి చేస్తున్నారో గమనిస్తూ ఉండాలని అన్నారు .

అదనపు కలెక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ రుతుపవనాల ప్రభావానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేస్తున్నామని అన్నారు. వరదలు రాకుండా నీళ్లు సాఫీగా ప్రవహించేలా కాలువల్లో పూడిక తొలగించామని అన్నారు.రోడ్లపై గుంతలు పూడ్చడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నీళ్లు ఎక్కడా నిలువ ఉండ కుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. శిథిలావస్థకు చేరిన కట్టడాలు తొలగిస్తామని అన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తులు ఎప్పటికప్పుడు పూర్తి చేసి నీళ్లు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రజలు కాచి చల్లార్చి వడబోసిన నీటిని త్రాగాలని సూచించారు.దోమలు పెరగకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణకు సంబంధించి 2016 నిబంధనల ప్రకారం చెత్తను నాలుగు రకాలుగా విభజించాలని కోరారు. తడి చెత్త,పొడి చెత్త,సానిటరీ చెత్త, ఎలక్ట్రానిక్ వస్తువులను వేర్వేరుగా విభజించి ఇవ్వాలనే అన్నారు.సర్ లో భాగంగా ఓటరు జాబితా మాపింగ్ ప్రక్రియ జూన్ 15 వరకు పూర్తి చేయాలని అన్నారు.వరద ప్రభావం నివారించడానికి అలాగే భూ గర్భ జలమట్టం పెరగడానికి నీటి కన్జర్వేషన్ చర్యలు చేపట్టి ఇంకుడు గుంతలు నిర్మించాలని అన్నారు. అన్ని వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. విద్యుత్ శాఖకు సంబందించి సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేస్తామని అన్నారు.వన మహోత్సవశీ లో భాగంగా మొక్కలు నాటడానికి అనువైన స్థలాలు అన్వేషించి జాబితా తయారు చేసుకోవడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిపి ముడుత రమేష్ అరైవ్ అలైవ్ , ట్రాఫిక్ నిబంధనలు వివరించడంతో పాటు తల్లి దండ్రులు తమ పిల్లల అలవాట్లపై నిఘా ఉంచాలని సూచించారు. డి సి పి రాంరెడ్డి మాట్లాడుతూ .మహిళల రక్షణ కొరకు పోలీస్ విభాగం చేపట్టిన చర్యలు వివరించారు.రామగుండం ఎం ఆర్ ఓ రవీందర్ ఓటరు జాబితా సర్ పై అవగాహన కల్పించారు. తమ ఓట్లు పోతాయని అపోహ పడవద్దని అన్నారు. అంటువ్యాధులు అరికట్టడం, జాగ్రత్తలు తీసుకోవడంపై వైద్య ఆరోగ్యశాఖ అధికారి అతుల్య అవగాహన కల్పించారు. అంగన్ వాడీ కార్యకలాపాలపై ఐ సి డి ఎస్ సి డి పి ఓ ఆలేఖ్య పటేల్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, అసిస్టెంట్ కమీషనర్ సంపత్ , ఎ సి పి శ్రీహరి, పోలీస్ , రెవిన్యూ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సైలెంట్ మూడ్ లోకి ఫైర్ బ్రాండ్లు

కడప,జూన్ 8, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒక వింత వాతావరణం కొనసాగుతోంది. ఎవరి వల్ల పార్టీకి చెడ్డ పేరు వచ్చిందో.. వారు ఇప్పుడు యాక్టివ్ అవుతున్నారు. పార్టీలో సీనియర్లు సైలెంట్ అవుతున్నారు. ఈ భిన్న వాతావరణంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. 2019 నుంచి 2024 మధ్య కొంతమంది నేతల వ్యవహార శైలితోనే పార్టీకి ఈ రకమైన ఇబ్బందులు వచ్చాయి. ప్రారంభంలో వారి మాటలు గొప్ప ఫ్యాషన్ గా అనిపించాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సైతం ఆకర్షించాయి. కానీ రాను రాను ఆ నేతల తీరుతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పతనస్థితికి చేరుకుందనేది పార్టీ క్యాడర్ కు తెలిసింది. పార్టీలో సీనియర్లు మౌనం వహించి.. దూకుడు కలిగిన నేతలు మాటలు పార్టీకి చేటు తెచ్చాయి అని ఆలస్యంగా తెలిసింది. అప్పటికే మూల్యం చెల్లించుకుంది పార్టీ. అయితే ఇప్పుడు క్యాడర్ తెలుస్తుంది కానీ.. నాయకత్వం తెలుసుకోకపోవడం పార్టీకి లోటు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫైర్ బ్రాండ్లుగా గుర్తింపు సాధించారు కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్, పేర్ని నాని, అంబటి రాంబాబు, ఆర్కే రోజా, జోగి రమేష్, గుడివాడ అమర్నాథ్, సిదిరి అప్పలరాజు.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది జూనియర్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడే వారు. వారి మాటలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎంతో ఇష్టంగా ఉండేవి. అయితే వారి మాటలు తటస్థులతోపాటు విద్యాధికులపై విపరీతంగా ప్రభావం చూపించాయి. దాని ఫలితమే 2024 ఎన్నికల్లో దారుణ పరాజయంవైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేటు తెచ్చిన ఆ దూకుడు నేతలను జగన్మోహన్ రెడ్డి పక్కన పెట్టినట్లు కనిపించారు ప్రారంభంలో. గత అనుభవాల దృష్ట్యా సీనియర్ల సేవలను వినియోగించుకుంటానని జగన్ చెప్పుకొచ్చారు. అందుకు తగ్గట్టుగానే సీనియర్లుగా ఉన్న ధర్మాన, బొత్స లాంటి నేతలు మాట్లాడడం ప్రారంభించారు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చాయని అంతా భావించారు. కానీ ఆ సరదా ఆ సంతోషం ఎన్నో రోజులు నిలవలేదు. ఎవరైతే బూతులు మాట్లాడారో.. అడ్డగోలుగా వ్యవహరించారో.. అటువంటి నేతలు మళ్లీ తెరపైకి వస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి వారికి ప్రాధాన్యమిస్తున్నట్టు కనిపిస్తున్నారు. దీంతో సీనియర్లుగా ఉన్న ధర్మాన లాంటి వారు మళ్లీ మౌనం పాటిస్తున్నారు. ఇలా అయితే కష్టమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిట్టూరుస్తున్నారు.

# ప్రతి 12 కొత్త వాహనాల్లో ఒకటి ఎలక్ట్రిక్

హైదరాబాద్, జూన్ 8, తెలంగాణలో 2025-26 ఫైనాన్షియల్ ఇయర్‌లో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు భారీగా పెరిగాయి. ఈ ఏడాది రిజిస్టర్ అయిన మొత్తం 10.62 లక్షల కొత్త వాహనాల్లో 91,637 ఎలక్ట్రిక్ వాహనాలే (8.6 శాతం). అంటే ప్రతి 12 వాహనాల్లో ఒకటి ఈవీ కావడం విశేషం. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే సగానికి పైగా వాహనాలు రిజిస్టర్ అయ్యాయి. ఈవీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ. 769.81 కోట్ల జీవితకాల పన్ను మినహాయింపులను అందించడం ఈ వృద్ధికి కీలక దోహదకారిగా నిలిచిందని నిపుణులు చెబుతున్నారు.తెలంగాణలో పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థ దిశగా అడుగులు శరవేగంగా పడుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2025-26) లో రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్లు సరికొత్త రికార్డులను సృష్టించాయి. ఈ కాలంలో మొత్తం 91,637 ఎలక్ట్రిక్ వాహనాలు రవాణా శాఖ వద్ద నమోదయ్యాయి. ఈ ఏడాది రాష్ట్రంలో నమోదైన మొత్తం 10.62 లక్షల కొత్త వాహనాలలో ఇవి ఏకంగా 8.6 శాతం వాటాను దక్కించుకోవడం విశేషం. ఈ గణాంకాలను పరిశీలిస్తే.. తెలంగాణలో రిజిస్టర్ అయిన ప్రతి 12 కొత్త వాహనాలలో ఒకటి ఖచ్చితంగా ఎలక్ట్రిక్ వాహనమేనని స్పష్టమవుతోంది.రాష్ట్రంలో వాహనాల కొనుగోలు సామర్థ్యం, సొంత వాహనాల వాడకం విపరీతంగా పెరుగుతున్న తరుణంలోనే ఈ ఈవీ విప్లవం కూడా ఊపందుకుంది. 2025-26 లో తెలంగాణ రోడ్లపైకి రికార్డు స్థాయిలో 10.62 లక్షల నూతన వాహనాలు వచ్చాయి. అంటే సగటున ప్రతిరోజూ దాదాపు 2900 కొత్త వాహనాలు రాష్ట్ర రవాణా నెట్‌వర్క్‌లో భాగమవుతున్నాయి. శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ, ప్రజల తలసరి ఆదాయం, వ్యయ సామర్థ్యం పెరగడం, విస్తరిస్తున్న పారిశ్రామిక కార్యకలాపాలు, ముఖ్యంగా హైదరాబాద్ మహానగర పరిసరాల్లో వ్యక్తిగత ప్రయాణ సాధనాలకు పెరిగిన డిమాండ్ ఈ భారీ వృద్ధికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.గ్రేటర్ హైదరాబాద్, దాని పరిసర ఐటీ కారిడార్ పరిధిలోని జిల్లాలే ఎప్పటిలాగే వాహన రిజిస్ట్రేషన్లలో సింహభాగాన్ని ఆక్రమించాయి. హైదరాబాద్ జిల్లాలో 1,97,539 కొత్త వాహనాలతో మొదటి స్థానంలో నిలిచింది. రంగారెడ్డి జిల్లాలో 1,87,044 రిజిస్ట్రేషన్లతో తర్వాతి స్థానాన్ని దక్కించుకుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 1,75,630 నూతన వాహనాలతో మూడో స్థానంలో నిలిచింది. ఈ మూడు జిల్లాల పరిధిలోనే రాష్ట్రంలోని మొత్తం కొత్త వాహన రిజిస్ట్రేషన్లలో సగానికి పైగా అంటే 50 శాతానికి పైనే నమోదు కావడం గమనార్హం.

రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని మరింత ప్రోత్సహించడానికి, కొనుగోలుదారులపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీలు, పన్ను మినహాయింపులను సమర్థవంతంగా అమలు చేస్తోంది. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈవీ కొనుగోలుదారులకు ఏకంగా రూ. 769.81 కోట్ల విలువైన లైఫ్‌టైమ్ టాక్స్ మినహాయింపులను ప్రభుత్వం పొడిగించింది. ఈ భారీ ప్రోత్సాహకాలు ఈవీల ప్రారంభ కొనుగోలు వ్యయాన్ని తగ్గించి, పెట్రోల్-డీజిల్ వాహనాల నుండి బ్యాటరీ వాహనాల వైపు వేగంగా మారడానికి పౌరులను ప్రేరేపిస్తున్నాయని నిపుణులు అంటున్నారు.

# ఆర్మీ జవాన్ ప్రాణం తీసిన వివాహేతర సంబంధం..!

## మెదక్ పట్టణంలో ఆర్మీ ఉద్యోగి దారుణ హత్య..!

మెదక్ పట్టణంలో ఆర్మీ జవాన్ దారుణ హత్యకు గురయ్యాడు. వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని పొన్నం కుమార్ ని భార్య, అత్తమామ, బావమరిది హత్య చేసారు. ఇంట్లో ఇద్దరు ఏకాంతంగా ఉండగా భార్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. ఆగ్రహంతో పొన్నం కుమార్ ని తీవ్రంగా కొట్టి హత్య చేసి..ఆతర్వాత మెదక్ టౌన్ పీఎస్లో నిందితులు లొంగిపోయారు. మృతుడు కుమార్ ఉత్తరాఖండ్లో ఆర్మీ విధులు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం సెలవుల్లో ఉన్నాడు. ఈ నెల 10న విధులకు వెళ్లాల్సి ఉండగా హత్యకు గురైయాడు.

# లద్దాక్ కు పోటెత్తున్న టూరిస్టులు

శ్రీనగర్ జూన్ 8, (న్యూస్ పల్స్) వేసవిలో టూరిస్టు ప్రాంతాలు పర్యాటకులతో కళకళలాడుతున్నాయి. అయితే మన దేశంలో అందమైన కశ్మీర్‌లోని పహల్గాంలో గతేడాది జరిగిన ఘటనలో పర్యాటకులు కాస్త తగ్గారు. కానీ కేంద్రం, ఆర్మీ తీసుకున్న రక్షణ చర్యలతో ఈ వేసవిలో లద్దాక్‌కు పర్యాటకులు పోటెత్తుతున్నారు. ఈ మే నెలలో మొత్తం 72,834 మంది పర్యాటకులు లద్దాక్‌ను సందర్శించారు. గత ఏడాది మే నెలలో 32,927 మంది మాత్రమే వచ్చిన విషయాన్ని పోలిస్తే ఇది 121.2% అద్భుత పెరుగుదల. లద్దాక్ టూరిజం చరిత్రలో ఇది ఒక నిజమైన మైలురాయి. జనవరి నుంచి మే వరకు మొత్తం 1,17,546 మంది సందర్శకులు వచ్చారు. గతేఏడాది అదే కాలంతో పోలిస్తే 43.65% వృద్ధి. ఇందులో దేశీయ పర్యాటకుల సంఖ్య 1,10,585 (45.9% పెరుగుదల), విదేశీయులు 6,961 (15.5% పెరుగుదల). లద్దాక్ ఆర్థిక వ్యవస్థలో టూరిజం ఎంత కీలక పాత్ర పోషిస్తోందో స్పష్టంగా చెప్పే సంకేతాలు.లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఈ వృద్ధిని సమర్థించడమే కాకుండా, టూరిజం రంగానికి స్థానికులకు ఉపాధి కల్పించే ముఖ్యమైన ఇంజిన్‌గా అభివర్ణించారు. ఆయన నాయకత్వంలో గత కొన్ని నెలల్లో తీసుకున్న కీలక నిర్ణయాలు ఈ పెరుగుదలకు దోహదపడ్డాయి. హోటల్స్, హోమ్‌స్టేలు, టూర్ ఆపరేటర్ల కోసం ఏకీకృత, సరళీకృత రిజిస్ట్రేషన్ విధానం, టూరిజం యూనిట్లకు "ఇండస్ట్రీ" స్టేటస్ ఇవ్వడం

కాంప్లయన్స్ భారం తగ్గించి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ప్రోత్సహించాయిఈ సంస్కరణలు స్థానిక యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాయి. హోమ్‌స్టేలు, ట్రాన్స్‌పోర్ట్, హ్యాండిక్రాఫ్ట్, ఫుడ్ అండ్ బెవరేజెస్ రంగాల్లో ఉపాధి పెరిగింది. మెరుగైన రోడ్డు కనెక్టివిటీ, ఎక్కువ విమాన సర్వీసులు, సోషల్ మీడియా ద్వారా లద్దాక్ సౌందర్యం వైరల్ కావడం, పోస్ట్?పాండమిక్ ట్రావెల్ బూమ్ ఈ సీజన్‌ను రికార్డు స్థాయికి తీసుకెళ్లాయి. ప్రత్యేకించి మే నెలలో రోడ్లు తెరవడం, అనుకూల వాతావరణం, పర్వతాలు, సరస్సులు, మఠాలు, అడ్వెంచర్ యాత్రలు కలిపి ఒక అద్భుతమైన అనుభవాన్ని అందిస్తున్నాయి. ఈ అపూర్వ వృద్ధి ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నప్పటికీ, లద్దాక్ పర్యావరణ సున్నితత్వాన్ని మరచిపోకూడదు. ఇప్పటికే పాపులర్ స్పాట్లైన పాంగాంగ్ లేక్, నుబ్రా వ్యాలీ, లే?మనాలి హైవేల్లో క్రౌడింగ్, వాస్తే మేనేజ్‌మెంట్, నీటి కొరత, వాహనాల నుంచి వచ్చే కాలుష్యం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. లద్దాక్ ఒక ఫ్రాజైల్ ఎకోసిస్టమ్. ఇక్కడ టూరిజం వృద్ధి చెందాలంటే అది సస్టైనబుల్, రెస్పాన్సిబుల్ టూరిజంగా మాత్రమే ఉండాలి. ప్రభుత్వం, స్థానికులు, టూరిజం స్టేక్‌హోల్డర్లు కలిసి పనిచేసి, క్యాపాసిటీ బిల్డింగ్, ఆఫ్?సీజన్ టూరిజం ప్రోత్సాహం, ఎకో?టూరిజం, వేస్ట్ మేనేజ్‌మెంట్, కార్బన్ ఫుట్‌ప్రింట్ తగ్గించడం వంటి వ్యూహాలను అమలు చేయాలి.లద్దాక్ టూరిజం ప్రస్తుతం చూస్తున్న ఈ బూమ్ ఒక అపూర్వ అవకాశం. సరైన ప్రణాళిక, స్థానికుల పాల్గొన్నత, పర్యావరణ సంరక్షణతో కూడిన విధానాలతో ఈ వృద్ధిని మరింత స్థిరంగా, అర్థవంతంగా మార్చుకోవాలి. లద్దాక్ కేవలం ఒక టూరిస్ట్ డెస్టినేషన్ కాదు.. ఇది ఒక ప్రత్యేకమైన జీవన విధానం, సంస్కృతి, ప్రకృతి. దానిని కాపాడుకుంటూ అభివృద్ధి చేయడమే నిజమైన విజయం.

# మఫ్టీలో పబ్కు వెళ్లిన డీసీపీ రితిరాజ్

## పబ్ వ్యవహారం పై మాఫ్టీలో డీసీపీ తనిఖీలు

కూకట్ పల్లి హైదరాబాద్ – కేపీహెచ్బీ కాలనీలోని కింగ్స్ అ క్వీన్స్ పబ్లోకి కూకట్పల్లి డీసీపీ రితిరాజ్ మఫ్టీలో ప్రవేశించి, అర్థరాత్రి రహస్య తనిఖీ నిర్వహించారు. తన సెక్యూరిటీని పక్కనపెట్టి, అర్ధరాత్రి ఒంటరిగా కస్టమర్లా పబ్లోకి వెళ్లిన ఆమె, అక్కడ జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను స్వయంగా షూట్ చేశారు. అనంతరం స్థానిక పోలీసులను రప్పించి సోదాలు నిర్వహించారు. విచారణ నిమిత్తం పలువురిని అదుపులోకి తీసుకోగా, పబ్ మేనేజర్ను అరెస్టు చేసారు

# నరసరావుపేటలో సిలిండర్ దొంగ హల్చల్.. హోటళ్లే టార్గెట్

నరసరావుపేట పట్టణంలో గ్యాస్ సిలిండర్ దొంగ హల్చల్ సృష్టిస్తున్నాడు. అర్ధరాత్రి వేళల్లో హోటళ్లలోకి చొరబడి వంటగ్యాస్ సిలిండర్లను కాజేస్తున్న ఘటనలు వ్యాపారుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల గ్యాస్ ధరలు పెరగడంతో పాటు బ్లాక్ మార్కెట్లో సిలిండర్లకు డిమాండ్ ఉండటమే ఈ దొంగతనాలకు కారణమై ఉండొచ్చని వ్యాపారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సొమ్ము, బంగారం మాత్రమే కాదు.. గ్యాస్ సిలిండర్లు కూడా విలువైన వస్తువులేనని ఈ ఘటనలు నిరూపిస్తున్నాయని వారు అంటున్నారు. రాత్రి వేళల్లో నిఘా పెంచి, దొంగను పట్టుకోవాలని వ్యాపారులు పోలీసులను కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో నెల్లూరు జిల్లా యాత్రికుల మృతిపై హోం మంత్రి అనిత తీవ్రగ్భ్రాంతి.

విశాఖపట్నం బీహార్ రాష్ట్రంలోని ఔరంగాబాద్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు భక్తులు మృతి చెందడం పట్ల హోం మంత్రి అనిత తీవ్ర గ్భ్రాంతి వ్యక్తం చేసారు. పుణ్యక్షేత్రాల దర్శనానికి బయలుదేరిన ప్రైవేటు బస్సు ప్రమాదానికి గురై ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. గాయపడిన యాత్రికులతో ఫోన్లో మాట్లాడారు. గాయాలైన యాత్రికులకు ధైర్యం చెప్పారు. గాయపడిన యాత్రికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. యాత్రికులు స్వస్థలాలకు చేరేలా ఏర్పాటు చేస్తున్నాం. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రమాదానికి గురైన యాత్రికుల పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ, సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని హోం మంత్రి అనిత ఆదేశించారు.

# రేవంత్ రెడ్డి సభలో రియల్టర్ల నిరసన

ఉప్పల్ ఆదివారం రాత్రి జరిగిన ఉప్పల్ భగాయత్ రేవంత్ రెడ్డి సభలో ప్లకార్డుల ప్రదర్శన కలకలం రేపింది. నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్కు తరలించారు. లీగల్గా ఉన్న భూములను నిషేధిత జాబితాలో పెట్టారని.. వెంటనే ఆ భూములని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నిరసనకు దిగారు. నారపల్లి సబ్ రిజిస్ట్రార్ పరిధిలో ఉన్న భూములను 80 శాతం నిషేధిత జాబితాలో పెట్టారని రియల్టర్లు వాపోయారు. లీగల్గా ఎటువంటి సమస్య లేని ప్లాట్లను వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేసారు.

# తిప్పాయపాలెం వద్ద అదుపుతప్పి పొలాలలోకి దూసుకు వెళ్లిన బస్సు

మార్కాపురం పోరుమామిళ్ల నుంచి హైదరాబాద్కు వెళ్లే ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు మార్కాపురం మండలం తిప్పాయపాలెం వద్ద గేదెను తప్పించే క్రమంలో ఆదివారం రాత్రి అదుపు తప్పింది. బస్సు పొలాల్లోకి దూసుకు వెళ్లడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 50 మందికి పైగా ప్రయాణికులు ఉండగా వారందరూ సురక్షితంగా ఉన్నట్టుగా పోలీసులు తెలిపారు.

# లారెన్స్ పొలిటికల్ ఎంట్రీ....



చెన్నై, జూన్ 8, (న్యూస్ పల్స్) తమిళనాడు ఎన్నికల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. మరో కోలీవుడ్ స్టార్ పొలిటికల్ ఎంట్రీకి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రీసెంట్‌గా ఎన్నికల్లో టీవీకే పార్టీ ఘన విజయం సాధించి స్టార్ హీరో విజయ్ సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం తనదైన పాలన మార్క్‌తో దూసుకెళ్తున్నారు. ఆయన పార్టీలో ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు, డైరెక్టర్ రాఘవ లారెన్స్ జాయిన్ అవుతున్నారంటూ రెండు రోజులుగా ప్రచారం సాగుతోంది.ఈ రూమర్స్‌కు లారెన్స్ చెక్ పెట్టారు. సోషల్ మీడియా వేదికగా కీలక ప్రకటన చేశారు. 'నేను తిరుచ్చి ఈస్ట్ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తానని పలు మీడియా ప్లాట్ ఫామ్స్‌లో ప్రచారం జరుగుతోంది. నా మీడియా మిత్రులు కొందరు నాకు ఫోన్ చేసి దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతూ నన్ను కలవాలని అభ్యర్థిస్తున్నారు. ఈ ఊహాగానాలు పెరిగిపోయి నేను దీనిపై స్పందించాల్సిన అవసరం ఉందని భావించినందున, ఈ విషయాన్ని మీతో పంచుకోవాలని అనుకుంటున్నా.నేను ప్రస్తుతం బెంజ్ సినిమా షూటింగ్‌లో ఉన్నాను. నా షెడ్యూల్ 10వ తేదీతో ముగుస్తుంది. మా అమ్మగారి ఆశీస్సులతో నా జీవితానికి సంబంధించి ఓ ముఖ్యమైన నిర్ణయం 11వ తేదీ గురువారం ఉదయం 9:30 గంటలకు అనౌన్స్ చేస్తాను.' అంటూ రాసుకొచ్చారు.ఏప్రిల్‌లో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నుంచి విజయ్ పోటీ చేసి రెండు స్థానాల్లోనూ విజయం సాధించారు. పెరంబూర్ నుంచి ఎమ్మెల్యేగా కొనసాగాలని నిర్ణయించుకుని తిరుచ్చి ఈస్ట్ వదులుకున్నారు. దీంతో ఇక్కడ త్వరలోనే బై ఎలక్షన్ జరగనుంది.ఈ స్థానంలో లారెన్స్ టీవీకే తరఫు నుంచి పోటీ చేస్తారని కొన్ని రోజులుగా ప్రచారం సాగుతోంది. దీనిపైనే ఈ నెల 11న ఆయన క్లారిటీ ఇవ్వనున్నారు. మరి ఆయన విజయ్ పార్టీలో చేరి పోటీలో నిలుస్తారా మరేదైనా ప్రకటన చేస్తారా? అనేది ఆసక్తిగా మారిందిలారెన్స్ కేవలం నటనలోనే కాకుండా సామాజిక సేవలోనూ ఎప్పుడూ ముందుంటారు. తన తల్లి పేరు మీద అనాథలకు, వృద్ధులకు చేతనైన సాయం అందిస్తారు. అలాగే, మీడియాలో వచ్చిన కథనాలపైనా స్పందిస్తూ అవసరమైన వారికి తనకు తోచిన సాయం చేస్తుంటారు. ఆయన పొలిటికల్ ఎంట్రీ కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ట్రబుల్ షూటర్ కు వరుస ట్రబుల్స్

బెంగళూరు, జూన్ 8, (న్యూస్ పల్స్) కాంగ్రెస్ పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరు పొందారు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్. ఆర్థికంగా బలవంతుడు. ఆలోచనలో ఉన్నత వంతుడు. పైగా అనేక సంక్షోభాలలో పార్టీని గట్టెక్కించాడు. పైగా సోనియాగాంధీకి అత్యంత నమ్మకమైన వ్యక్తి. అందువల్లే అంతటి సిద్ధరామయ్యను కూడా పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ డీకే శివకుమార్ కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చేసింది.శివకుమార్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయనకు అంతా కూడా సానుకూలంగా ఉంటుందని.. మంత్రులు.. మిగతా ఎమ్మెల్యేలు మొత్తం సహకరిస్తారని అందరూ అనుకున్నారు. కానీ ఆయన సీఎం పీఠాన్ని అధిష్టించిన ఒక్కరోజు వ్యవధిలోనే కష్టాలు మొదలయ్యాయి. ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన వరుసగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే తన కోరుకున్న శాఖ రాలేదని రామలింగారెడ్డి పదవికి రాజీనామా చేశారు. తన కోరుకున్న శాఖ ఇవ్వలేదని మరో మంత్రి మునియప్ప నిరసన తెలిపారు. తనకు చెప్పకుండా అధికారులను మార్చారని ఇంధన మంత్రి జార్జ్ అసంతృప్తిని వ్యక్తం చేశారు.. పీసీసీ పగ్గాలు తనకు అప్పగించలేదని మరొక మంత్రి సతీష్ అలక పాన్పు ఎక్కారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దారుణమైన పరాజయాన్ని చవిచూసింది. తమిళనాడులో ఐదు స్థానాలు గెలుచుకున్నప్పటికీ.. విజయ్ పార్టీకి అవసరం కాబట్టి కాంగ్రెస్ పరువు కాస్త నిలబడింది. మిగతా రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ దారుణమైన ఫలితాలను చవిచూసింది. ఒకరకంగా చెప్పాలంటే జాతీయ పార్టీ ప్రాంతీయ పార్టీ కంటే హీనంగా మారిపోతుంది. ఒకప్పుడు దేశ రాజకీయాలను మొత్తం శాసించిన హస్తం పార్టీ ఇప్పుడు ఇలా మారిపోవడం కార్యకర్తలకు మింగుడు పడడం లేదు.దక్షిణ భారత దేశంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఉన్న రాష్ట్రాలలో కర్ణాటక అత్యంత కీలకమైనది. ఈ రాష్ట్రం మీద బిజెపి అధినాయకత్వం ఫోకస్ చేసింది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా సరే గెలిచి అధికారాన్ని సొంతం చేసుకోవాలని భావిస్తోంది. వాస్తవానికి బిజెపికి దక్కకుండా కాంగ్రెస్ పార్టీ ఇక్కడ రాజకీయాలు చేయాల్సి ఉండేది. కానీ సిద్ధరామయ్య.. డీకే శివకుమార్ మధ్య ఆధిపత్య పోరు వల్ల కాంగ్రెస్ పార్టీ ఇక్కడ తీవ్రమైన ఇబ్బందులు పడుతోంది.అనేక రకాల చర్చల తర్వాత శివకుమార్ కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చినప్పటికీ మంత్రులు బహిరంగం గానే తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం.. రాజీనామా చేయడం వంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఘోరంగా మారుతుంది. అంతటి ట్రబుల్ షూటర్ డీకే కూడా తలనొప్పితో బాధపడుతున్నాడు అంటే కర్ణాటకలో రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

# ఇథనాల్ ఆయిల్ వచ్చేసింది....

హైదరాబాద్, జూన్ 8, భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇది ఇంధన రంగంలో కీలక మలుపు. కేంద్ర పెట్రోలియం మంత్రి హరదీప్ సింగ్ పురి ఢిల్లీలో ఈ?85 ఇంధనాన్ని అధికారికంగా లాంచ్ చేశారు. ఇందులో 80?85% ఇథనాల్, 14?19% పెట్రోల్ ఉంటాయి. ఢిల్లీలో దీని ధరూ.82.12గా నిర్ణయించారు. సాధారణ పెట్రోల్ ధరకన్నా రూ.20 తక్కువకే ఈ?85 ఇంధనం అందుబాటులోకి వచ్చింది.ఈ?20ను షెడ్యూల్ కంటే ముందే సాధించిన భారత్, ఇప్పుడు ఉన్నత స్థాయి ఇథనాల్ బ్లెండింగ్ దిశగా ధైర్యవంతమైన అడుగు వేసింది.ఈ?85 అనేది ఫ్లెక్స్ ఫ్యూయల్ వెహికిల్స్ కోసం ప్రత్యేకంగా తయారు చేసిన ఇంధనం. సాధారణ కార్లు, బైకులు దీన్ని ఉపయోగించలేవు. ఇంజన్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలు మాత్రమే ఈ?85ను సమర్థవంతంగా ఉపయోగించగలవు. ప్రస్తుతం హీరో మోటోకార్ప్ (స్ప్లెండర్+ ఫ్లెక్స్ ఫ్యూయల్, ఏఊ డీలక్స్), సుజుకి గిక్సర్ ఎస్ఎఫ్ 250 వంటి కొన్ని మోడల్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మారుతి సుజుకి వాగన్‌ఆర్ ఫ్లెక్స్ ఫ్యూయల్ వెర్షన్‌ను త్వరలో మార్కెట్‌లోకి తీసుకురావాలని యోచిస్తోంది.ఈ?85 ధర తగ్గడం వినియోగదారులకు తక్షణ ప్రయోజనం. కానీ నిజమైన లాభం దేశ స్థాయిలో ఉంది. ఈ?20 పాలసీ ద్వారా ఇప్పటికే రూ.1.84 లక్షల కోట్ల విదేశీ మారక నిల్వలు ఆదా అయ్యాయని మంత్రి పురి తెలిపారు. ఈ?85 విస్తరణతో ఈ సేవింగ్స్ ఇంకా భారీగా పెరిగే అవకాశం ఉంది. ఇథనాల్ దేశీయంగా ఉత్పత్తి అవుతుంది కాబట్టి క్రూడ్ ఆయిల్ దిగుమతులు తగ్గుతాయి, డాలర్ ఖర్చు తగ్గుతుంది. రైతులకు అదనపు ఆదాయం (పంచదార, మొక్కజొన్న, 2ఎ ఇథనాల్ ద్వారా వ్యవసాయ వ్యర్థాలు) వస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి లభిస్తుంది.ఈ?85 సాధారణ పెట్రోల్‌తో పోలిస్తే 50?60% తక్కువ కార్బన్ ఎమిషన్లను విడుదల చేస్తుంది. వాయు కాలుష్యం తగ్గడం, ఆరోగ్య సమస్యలు తగ్గడం దీర్ఘకాలిక లాభాలు. వరల్డ్ ఎన్విరాన్‌మెంట్ డే రోజే ఈ ? 85ను లాంచ్ చేయడం యాదృచ్ఛికం కాదు. ఇది సవాలుతో కూడిన మార్గం. ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలు ఇంకా చాలా తక్కువప్రస్తుతం ఢిల్లీ?ఎన్‌సీఆర్, ముంబై, పూణే, నాగ్‌పూర్‌లో మాత్రమే 50 పెట్రోల్ బంకుల్లో అందుబాటులో ఉంది. 2026 చివరి నాటికి 500 స్టేషన్లు, 2027 నాటికి 5,000 స్టేషన్లు అన్నది లక్ష్యం.ఇంజన్ పనితీరు, మైలేజ్, శీతాకాలంలో కోల్డ్ స్టార్ట్ సమస్యలు కూడా పరిశీలించాల్సి ఉంది.ఈ?85 లాంచ్ భారత్‌ను ఇంధన దిగుమతి భారం నుంచి విముక్తి కగిలిస్తుంది. ఇది రైతు, పర్యావరణం, ఆర్థిక స్వావలంబన, శక్తి భద్రత నాలుగు లక్ష్యాలను ఏకకాలంలో సాధించే అవకాశం ఇస్తోంది. ఇది విజయవంతం కావాలంటే కేవలం లాంచ్ చేయడం సరిపోదు. ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాల ఉత్పత్తిని వేగవంతం చేయడం, ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను త్వరగా విస్తరించడం, వినియోగదారుల్లో అవగాహన కల్పించడం ఇవన్నీ ఒకేసారి జరగాలి.

# ఎఐసీసీ రేసులో....

హైదరాబాద్ జూన్ 8, తెలంగాణ నుంచి ఏఐసీసీలో ఎవరెవరికి చోటు దక్కే అవకాశం ఉంది? ఒకరిద్దరు మంత్రుల్ని కూడా పార్టీ హెడ్క్వార్టర్స్‌కు పంపుతారన్నది నిజమేనా? అసలు మార్పుల విషయమై కాంగ్రెస్ వర్గాల అంచనాలు ఎలా ఉన్నాయి? దేశ వ్యాప్తంగా పార్టీ ప్రక్షాళనకు డిసైడ్ అయ్యింది కాంగ్రెస్ అధిష్టానం. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నాయకుల సేవలు ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఈ ప్రక్రియ గురించి ప్రస్తుతం పార్టీ వర్గాల్లో రకరకాల ఆసక్తికరమైన చర్చలు నడుస్తున్నాయి. ఆలిండియా కాంగ్రెస్ కమిటీలో భారీ మార్పులు ఉంటాయన్న సంకేతాల నడుమ తెలంగాణ నాయకుల స్థానం ఎక్కడన్న ఆరాలు మొదలయ్యాయి. రాష్ట్రం నుంచి ఏఐసీసీలో ఎవరికి చోటు దక్కుతుంది..? ఇక్కడి సీనియర్ నాయకుల సేవల్ని అక్కడ వాడుకోవాలని భావిస్తోందా..!? ఇంతకీ? తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో ఎవరు ఏఐసీసీలోకి వెళ్ళబోతున్నారనే చర్చలు పార్టీ వర్గాల్లో జోరుగా జరుగుతున్నాయి. సాధారణంగా ఏఐసీసీ పోస్టుల భర్తీ విషయంలో అన్ని రాష్ట్రాలకు వాటా దక్కుతుంది. అవసరం, అవకాశాన్ని బట్టి ప్రాధాన్యతలు మాత్రమే మారుతుంటాయి. తెలంగాణ నుంచి చాలామంది నాయకులు ప్రస్తుతం ఏఐసీసీ కార్యదర్శులుగా బాధ్యతల్లో ఉన్నారు.మంత్రి శ్రీధర్ బాబు, మధుయాష్కీ.. చిన్నారెడ్డి..వంశీ?సంపత్ లాంటి వాళ్ళు ఆ పదవుల్లో ఇంకా కొనసాగుతున్నారు. ఈసారి ఏఐసీసీలో అధికార ప్రతినిధులు.. మరి కొన్ని పదవుల్లో కూడా తెలంగాణకి ప్రాధాన్యత దక్కే అవకాశం లేకపోలేదు. అయితే?దానికి అనుబంధంగా మరో ఆసక్తికరమైన చర్చ కూడా జరుగుతోంది. రాష్ట్రంలో క్యాబినెట్ విస్తరణ గనుక జరిగితే ఒకరిద్దరు మంత్రులను తప్పిస్తారన్న ప్రచారం ఉంది. అందులోనూ కీలకంగా ఉండే వాళ్లనే బయటికి పంపుతారన్న ప్రచారంతోఒకవేళ అదే జరిగితే వాళ్లని ఎలా సంతృప్తి పరుస్తారన్న ప్రశ్నలు వస్తున్నాయి. కేబినెట్ నుండి తప్పించే పరిస్థితే ఉంటేసదరు నేతల్ని ఏఐసీసీలోకి తీసుకుని పొరుగు రాష్ట్రాలకు పార్టీ ఇన్చార్జ్‌లుగా పంపవచ్చని తెలుస్తోంది. పార్టీలో కీలకంగా క్రియాశీలకంగా పని చేసిన వాళ్ళేగనక ఆ లిస్ట్‌లో ఉంటే ఏఐసీసీలోకి తీసుకోవాలన్న ఆలోచన కూడా జరుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు. మంత్రులను పక్కనబెడితే పార్టీ కోసం పని చేస్తున్న వారిలో మరికొందరిని అధిష్టానం హెడ్ క్వార్టర్స్‌లోకి తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే ఎఐసిసిలో ఉన్న వాళ్లను కంటిన్యూ చేస్తారా..? లేదంటే కొత్త వారిని కూడా తీసుకుంటారా అనేది ? వారంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది

# 10 శాతం పెరగనున్న మద్యం ధరలు

హైదరాబాద్, జూన్ 8, తెలంగాణలోని మందుబాబులకు నిజంగా ఇది చేదువార్తే. రాష్ట్రంలో మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. ధరల సవరణపై ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేస్తోంది. పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాల దృష్ట్యా మద్యం ధరలను కనీసం 10 శాతం పెంచాలని కంపెనీలు డిమాండ్ చేస్తుండగా.. ధరలు పెంచితే పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ నుంచి సరిహద్దుల ద్వారా అక్రమ మద్యం రవాణా పెరిగే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం. సునీల్ కిషోర్ జైస్వాల్ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ సంప్రదింపులు జరుపుతోంది.తెలంగాణలో మద్యం ధరలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మద్యం ధరల సవరణపై అధ్యయనం చేయడానికి రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం. సునీల్ కిషోర్ జైస్వాల్ అధ్యక్షతన ఏర్పాటైన త్రిసభ్య కమిటీ బుధవారం నుండి మూడు రోజుల సంప్రదింపుల ప్రక్రియను ప్రారంభించింది. ఈ కమిటీలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, చార్టర్డ్ అకౌంటెంట్ నవీన్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. మద్యం కొనుగోలు ధరల పెంపు నిర్ణయం ఇప్పుడు ప్రభుత్వానికి, ఎక్సైజ్ శాఖకు పెద్ద సవాల్‌గా మారింది. ఒకవైపు మద్యం కంపెనీల నుంచి వస్తున్న ధరల పెంపు ఒత్తిడి, మరోవైపు ధరలు పెంచితే పొరుగు రాష్ట్రం నుండి ముంచుకొచ్చే అక్రమ మద్యం స్మగ్లింగ్ ముప్పు.. ఈ రెండింటి మధ్య సమతుల్యతను సాధించేందుకు ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోంది.

విచారణలో మద్యం తయారీ కంపెనీల ప్రతినిధులు కమిటీ ముందు హాజరై తమ నివేదికలను సమర్పించారు. మద్యం తయారీకి అవసరమయ్యే ముడిసరుకులు, ప్యాకేజింగ్ మెటీరియల్స్, రవాణా ఛార్జీలు విపరీతంగా పెరిగిపోయాయని వారు కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా తమకు లాభసాటిగా ఉండాలంటే కనీసం 10 శాతం మేర కొనుగోలు ధరలను పెంచాలని వారు అభ్యర్థించారు. అయితే మద్యం కంపెనీల డిమాండ్ సమంజసంగానే ఉన్నప్పటికీ ధరలను భారీగా పెంచితే అది రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయానికి గండికొట్టే ప్రమాదం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌తో తెలంగాణ సుదీర్ఘమైన అంతరాష్ట్ర సరిహద్దును పంచుకుంటోంది. తెలంగాణలో మద్యం ధరలు గనుక విపరీతంగా పెరిగితే.. రెండు రాష్ట్రాల మధ్య రేట్ల వ్యత్యాసం భారీగా పెరుగుతుందని అంటున్నారు.తెలంగాణలో కొనుగోలు ధరలు పెరిగితే.. అది అంతిమంగా రీటైల్ ధరలపై ప్రభావం చూపుతుంది.

అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో గనుక రీటైల్ ధరలు తక్కువగా ఉంటే సరిహద్దు జిల్లాలైన ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, గద్వాల వంటి ప్రాంతాల ప్రజలు ఆంధ్రప్రదేశ్ నుంచి మద్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది.

దీనివల్ల తెలంగాణకు రావాల్సిన పన్నుల రూపంలోని భారీ ఎక్సైజ్ రాబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని అధికారులు భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో.. అటు కంపెనీల ప్రయోజనాలను కాపాడుతూనే ఇటు సరిహద్దు ముప్పును అరికట్టేలా జస్టిస్ సునీల్ కిషోర్ కమిటీ ఎలాంటి సిఫార్సులు చేయబోతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఆర్మూర్ లో గుప్తా వర్సెస్ గుప్తా

నిజామాబాద్ జూన్ 8, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా మధ్య రాజకీయ వైరం పీక్స్‌కు చేరిందట. ఇద్దరి మధ్య విమర్శలు ప్రతివిమర్శలు, సవాళు-ప్రతిసవాళ్లతో స్థానిక రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. బీజేపీ శాసనసభ్యుడు ధన్‌పాల్‌కు మాస్ లీడర్‌గా ప్రజల్లో గుర్తింపు ఉంది. వివాదాలకు దూరంగా, నిత్యం ప్రజలకు దగ్గరగా ఉంటారని కూడా చెప్పుకుంటారు. ఇటు మాజీ ఎమ్మెల్యే బిగాలను మిస్టర్ డెవలప్‌మెంట్ అని పిలుస్తుంటారు స్థానికంగా. పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన బిగాల గణేష్ గుప్తా? అర్బన్ అభివృద్ధికి బాగానే పని చేసినట్టు చెప్పుకుంటారు. అలా? ఇద్దరిలో ఎవరి క్రేజ్ వారికి ఉన్నా?. ఇద్దరిదీ ఒకే సామాజికవర్గం అయినా?.చెరో పార్టీలో ఉండటం వల్ల ఏళ్ళుగా రాజకీయ వైరం కొనసాగుతోంది. గతంలో బిగాల ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు.. ప్రతిపక్ష నేతగా ఉన్న ధన్‌పాల్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేసేవారు. అభివృద్ధి పనుల్లో జాప్యంపై సమయం దొరికినప్పుడల్లా మాటల తూటాలు పేల్చేవారు. అలా.. ఇద్దరు ఉప్పు-నిప్పులా మారారు. కానీ? తర్వాత ఓడలు బండ్లు- బండ్లు ఓడలు అయ్యాయినిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున ధన్‌పాల్ ఎమ్మెల్యే అవగా? బిగాల మాజీగా మిగిలిపోయారు. తన హయాంలో మొదలుపెట్టిన అభివృద్ధి పనులను ప్రస్తుత ఎమ్మెల్యే ధన్‌పాల్ కావాలనే నిర్వీర్యం చేస్తున్నారంటూ అవకాశం దొరికినప్పుడల్లా.. విమర్శిస్తున్నారు మాజీ ఎమ్మెల్యే. అందుకు సిట్టింగ్ కూడా ఎప్పటికప్పుడు కౌంటర్ ఇస్తున్నారు. ఐతే ఇప్పుడు ఆ విమర్శల పరంపర పీక్స్‌కు చేరుకుంది. మున్సిపాలిటీలో ఎండిన మొక్కల సాక్షిగా పొలిటికల్ ప్రకంపనలు రేగుతున్నాయి. అసలే దశాబ్దకాలంగా సాగుతున్న వైరానికి ఇప్పుడీ ఎండు మొక్కల కారణంగా మంట గట్టిగానే అంటుకుంది. నిజామాబాద్‌లో డివైడర్స్ మధ్య తన హయాంలో నాటిన మొక్కలు ఇటీవల ఎండిపోవడం చూసి చలించిపోయారట మాజీ ఎమ్మెల్యే బిగాల. ఆ ఎండిన చెట్లకే బిందెలతో స్వయంగా నీళ్లు పోసి నిరసన తెలిపారాయన. ఇటు మినీ ట్యాంక్‌బండ్‌కు నెల రోజులుగా తాళం వేసి ఉండటాన్ని చూసి స్వయంగా పరిశీలించారాయన. తర్వాత బీజేపీ ఎమ్మెల్యే పై సోషల్ మీడియాలో విరుచుకుపడ్డారు ఎక్స్ ఎమ్మెల్యే. ఉద్దేశ్యపూర్వకంగానే తన హయంలో చేసిన అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నారంటూ విమర్శించారు బిగాల. ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా రాజీనామా కోసం డిమాండ్ చేశారు. అందుకు ధన్‌పాల్ కూడా ఘాటుగా రియాక్ట్ అయ్యారు.

# మరో వర్కింగ్ ప్రెసిడెంట్ గా బీసీ నేత.

కరీంనగర్, జూన్ 8, వచ్చే అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది బీఆర్ఎస్ అధిష్టానం. అందులో భాగంగా సభ్యత్వ నమోదును ప్రయారిటీలో తీసుకుని ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ స్థాయి ఇన్చార్జ్‌లను నియమించారు. ఆపని పూర్తవగానే?. గ్రామ, మండల, జిల్లా కమిటీలతో పాటు రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేయబోతున్నారు. ఈసారి ఆ కార్యవర్గమే సంచలనం అయ్యే అవకాశం ఉందని చెప్పుకుంటున్నాయి గులాబీ వర్గాలు. వెనుకబడిన తరగతులకు ప్రతినిధిగా పార్టీలో ఓ పెద్ద పోస్ట్ క్రియేట్ చేయాలనుకుంటున్నట్టు తెలుస్తోంది.

ప్రస్తుతం పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కేటీఆర్ ఉన్నారు. పార్టీ వ్యవహారాలన్నీ ఈ రెండు పదవుల చుట్టూనే తిరుగుతుంటాయని ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. అయితే? ఇక్కడే కొత్త ఆలోచన చేస్తోందట అధిష్టానం. కుటుంబ ముద్ర నుంచి బయటపడటంతో పాటు సామాజిక సమీకరణల్ని గట్టిగా పాటిస్తున్నామని చెప్పే క్రమంలో?కేటీఆర్‌కు సమాంతరంగా మరో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్‌ని సృష్టించాలనుకుంటున్నట్టు సమాచారం. అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగే సెప్టెంబర్, అక్టోబర్‌లోనే ఈ కొత్త వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకాన్ని కూడా చేపట్టాలనుకుంటున్నట్టు తెలుస్తోంది.ఆ పోస్ట్‌లో ఒక బీసీ నేతను నియమించాలనుకుంటున్నారన్నది బీఆర్ఎస్ ఇంటర్నల్ టాక్. కొత్తగా మరో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఏర్పాటు చేయడానికి చాలా కారణాలు ఉన్నాయని అంటున్నారు పార్టీ నేతలు. ప్రస్తుతం దేశంతో పాటు రాష్ట్రంలో కూడా బీసీ ఉద్యమం వాయిస్ పెరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేసిందని బీఆర్ఎస్ పదేపదే చెబుతోంది. ఈ సమయంలో బీసీలకు న్యాయం చేసేది తామేనని చెప్పుకునే క్రమంలో కేటీఆర్ స్థాయికి సమానంగా ఉండే మరో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ సృష్టించి దాన్ని బీసీ నేతలు ఇవ్వాలని భావిస్తున్నారట. అలా?. బీసీ నేతకు పార్టీలో కేటీఆర్‌తో సమాన స్థాయి ఇవ్వడం ద్వారా బలహీనవర్గాలకు ప్రాధాన్యం, కుటుంబ ముద్ర చెరిపేసుకోవడం లాంటి బహుళ లక్ష్యాలను సాధించాలనుకుంటున్నట్టు సమాచారం. ఆ కొత్త పదవికి ఎవర్ని ఎంపిక చేయాలనే దానిపై కూడా కేసీఆర్ కసరత్తు చేస్తున్నట్టు చెబుతున్నారు. హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లకు, హైదరాబాద్ మహబూబ్ నగర్ రంగారెడ్డి జిల్లాల పట్టభద్రుల స్థానానికి త్వరలో ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి ఆ జిల్లాలకు సంబంధించిన నేతను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకటిస్తారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ముందు వరసలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉన్నట్టుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ప్రస్తుతం తలసాని గ్రేటర్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. ఈ మూడు కార్పొరేషన్ల పరిధిలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలోనే సమావేశాలు జరుగుతున్నాయి. వచ్చే గ్రేటర్ ఎన్నికలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆయనకే వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారన్న అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి. మరోవైపు తలసానితో పాటు మరికొంత మంది బీసీ నేతల పేర్లు కూడా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి రేస్‌లో వినిపిస్తున్నాయి. మహబూబ్ నగర్ జిల్లా నుంచి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేరు కూడా పరిశీలనలో ఉందట. ఉత్తర తెలంగాణలో కీలక నేతగా ఉన్న మరో మాజీ మంత్రి గంగుల కమలాకర్ పేరు కూడా బీసీ కోటాలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. అలాగే? పార్టీలో సీనియర్ నేత అయిన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనా చారి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయట. దీంతో? ఫైనల్‌గా కొత్త పదవి ఎవర్ని వరిస్తుందోనని ఆసక్తిగా చూస్తున్నాయి గులాబీ వర్గాలు.

# సిద్ధిపేట రైల్వే స్టేషన్ పనులు పూర్తి

మెదక్ జూన్ 8, తెలంగాణలో మరో రైల్వే స్టేషన్ పనులు పూర్తి చేసుకుని.. ప్రారంభోత్సవానికి రెడీ అయింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి రైలు స్టేషన్ పనులు దాదాపు పూర్తి అయినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రాజీవ్ రహదారికి పక్కనే, కొమురవెల్లి మల్లన్న ఆలయానికి దగ్గర్లో ఉండే ఈ రైల్వే స్టేషన్ అందుబాటులోకి వస్తే.. ఆ పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తులకు మరింత సౌకర్యంగా ఉంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణం, కొత్త రైలు మార్గాలు, పాత రైల్వే స్టేషన్ల పునర్నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేస్తోంది. దీంతో తెలంగాణలో ఇప్పటికే పలు కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణాలు పూర్తై అందుబాటులోకి రాగా.. మరికొన్నింటి నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయి. ఇక కొన్ని రైల్వే స్టేషన్‌లకు ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి.

ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణలో ప్రముఖ దేవస్థానమైన కొమురవెల్లి మల్లన్న ఆలయానికి అతి దగ్గర్లో కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్ నిర్మాణం జరుగుతోంది. అయితే కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయని.. త్వరలోనే భక్తుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.కొమురవెల్లి మల్లన్న స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు.. లకుడారం - దుద్దెడ మధ్య రైల్వే శాఖ కొమురవెల్లి హాల్ట్ రైల్వే స్టేషన్‌ను నిర్మిస్తోంది.

ఈ కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు 99 శాతం పూర్తి అయ్యాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శనివారం ఒక ట్వీట్ చేశారు. ఈ కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మాణానికి 2024 ఫిబ్రవరిలో శంకుస్థాపన చేయగా.. రూ. 5.63 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును అత్యంత వేగంగా నిర్మించారు.ఇక రైల్వే ప్రయాణికుల కోసం ఈ కొమురవెల్లి స్టేషన్‌లో పలు అత్యాధునిక వసతులను కల్పించారు. 450 మీటర్ల పొడవైన హై లెవల్ ప్లాట్‌ఫారమ్.. 5 షెల్టర్లు, విశాలమైన వెయిటింగ్ హాల్, టికెట్ కౌంటర్లు, తాగునీటి వసతి.. మహిళలు, పురుషులు, దివ్యాంగులకు స్పెషల్ మరుగుదొడ్లను నిర్మించారు. ఈ రైల్వే స్టేషన్‌కు మెరుగైన అప్రోచ్ రోడ్లు, విశాలమైన పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కొమురవెల్లి రైల్వే స్టేషన్ ఆర్కిటెక్చరల్ ఎలివేషన్, మల్లన్న స్వామి, స్థానిక ప్రకృతి అందాలను ప్రతిబింబించే చిత్రాలను రూపొందించారు.

ఈ కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మాణంతో భక్తులు మల్లన్న దేవాలయానికి సులభంగా, నేరుగా చేరుకునే అవకాశం కలగనుంది. రాజీవ్ రహదారికి (ఎస్‌హెచ్-1) సమీపంలో ఈ రైల్వే స్టేషన్ ఉండటం వల్ల ప్రయాణం మరింత సజావుగా సాగుతుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో రూపుదిద్దుకున్న ఈ కొమురవెల్లి రైల్వే స్టేషన్ ద్వారా తెలంగాణలో ప్రాంతీయ కనెక్టివిటీ మెరుగుపడటమే కాకుండా.. ఆధ్యాత్మిక పర్యాటకానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతం లభిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆముదార్లంకలో పోలీసుల కార్డెన్ సెర్చ్

ఎన్టీఆర్ చల్లపల్లి మండలం అముదార్లంకలో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 18 బైకులు, అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 4 ట్రాక్టర్లు సీజ్ చేసారు. సీజ్ చేసిన వాహనాలను చల్లపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించారు. అవనిగడ్డ డి.ఎస్.పి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ జరిగింది. ఇద్దరు సిఐలు, ఆరుగురు ఎస్సైలు తో పాటు అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు పాల్గోన్నారు.

# రసాభాసగా వైకాపా భేటి

విశాఖపట్నం విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో వెన్నుపోటుకు రెండేళ్లు సమావేశం రసాభాసగా మారింది. మాజీ ఎమ్మెల్యే మళ్ళా విజయ్ ప్రసాద్ అద్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు సమావేశం జరిగింది. అయన ప్రోటోకాల్ రగడ చెలరేగింది. వైసీపీ సీనియర్ నేత ఆల్ఫా కృష్ణ ను అవమానించారని ఒక వర్గం మండిపడింది. దాంతో సమావేశం కొద్దిసేపు రసాభాసగా మారింది.

# సేమ్ సెంటర్... సేమ్ ప్లేస్...

# ఎటాక్ మోడ్ లో గులాబీ దళం

వరంగల్, జూన్ 8, వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్లాన్ చేస్తోంది బీఆర్ఎస్. ఆ ఊపులోనే?. అధికార కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టేందుకు పావులు కదుపుతోంది. అందుకోసం ఎన్నికల ప్రచారంలో హస్తం నేతలు ఇచ్చిన హామీలు, గ్యారంటీలనే అస్త్రాలుగా వాడాలనుకుంటోందట. అసెంబ్లీ ఎలక్షన్స్‌కు ముందు కాంగ్రెస్ నేతలు రకరకాల డిక్లరేషన్స్ ప్రకటించగా. ఇప్పుడు వాటి అమలు కోసం వత్తిడి చేయడంతో పాటు చేయకుంటే ప్రజల్లోకి వెళ్ళి ఉద్యమ రూపం తీసుకువచ్చేందుకు ప్లానింగ్ జరుగుతున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే డిక్లరేషన్స్ ప్రకటించిందో ఇప్పుడు అదే ప్రాంతాలకు అక్కడి నుంచే సమరానికి సై అంటోంది గులాబీ దళం. రెండు నెలల క్రితం వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సభను అలాగే నిర్వహించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అక్కడే రైతు డిక్లరేషన్‌ను ప్రకటించింది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు, సీనియర్ నేతలందరూ హాజరైన ఈ సమావేశం బాగా సక్సెస్ అయిందనట్టు బీఆర్ఎస్ భావిస్తోంది. అయితే అదే ఊపుతో నెలకో సభ పెట్టి?దూకుడుగా ముందుకు వెళ్ళాలని అనుకున్నా? ఆ పని జరగలేదు. ఊపు వచ్చాక ఒక్కసారిగా పార్టీ పెద్దలు ఎందుకు ఆగారో అర్థంగాక కింది స్థాయిలో బుర్ర గోక్కుంటున్నారు. రైతుల తర్వాత వెంటనే కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ మీద పోరాటం చేయాలని భావించింది బీఆర్ఎస్. ఈ నెలలో ఆ సభ నిర్వహిస్తారని మొదట చెప్పినా?. ఒక్కసారిగా సైలెంట్ అయ్యారు. అలా ఎందుకంటే? ప్లానింగ్ మారింది, డిఫరెంట్‌గా ఉండబోతోందన్నది పార్టీ వర్గాల ఆన్సర్. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయడానికి తమ దగ్గర ఉన్న ప్రధాన ఆయుధం వారిచ్చిన హామీలు, గ్యారంటీలే అన్నది బీఆర్ఎస్ భావన. వాటిని అమలు చేయలేదని నిరూపించడమే తమకు ప్రధానం అంటున్నారు గులాబీ సీనియర్స్. అలాంటి ఆయుధాన్ని వెంట వెంటనే వాడేస్తే? ఎన్నికల నాటికి వాడకం కోసం ఏమీ మిగలవని, అధికార కాంగ్రెస్‌పై పోరాటానికి వీటిని పద్ధతిగా వాడాలని డిసైడయ్యారట.మొత్తాన్ని ఒకేసారి ఉపయోగించకుండా? మెల్లిగా, టైం చూసి ఒక్కొక్క అస్త్రాన్ని బయటికి తీసి ప్రభుత్వం మీద ప్రయోగించాలనుకుంటున్నట్టు సమాచారం.యూత్ డిక్లరేషన్‌పై పోరాటాన్ని వాయిదా వేసుకున్నట్టు తెలుస్తోంది. ఒక డిక్లరేషన్‌పై పోరాట సభకు, మరో దానికి మధ్య కనీసం ఆరు నెలల గ్యాప్ ఉంటే బాగుంటుందని పార్టీ పెద్దలు భావిస్తున్నారట. అందుకోసమే రైతు డిక్లరేషన్ పై పోరాటం సక్సెస్ అయిన ఈ సమయంలో వచ్చే ఐదారు నెలలు దాని గురించే మాట్లాడుకునేలా చేసి అదే అంశాన్ని జనాల్లోకి తీసుకెళ్లాలని.. తర్వాత యూత్ డిక్లరేషన్, దాని తర్వాత బీసీ డిక్లరేషన్ లాంటి అంశాలను తీసుకోవాలనుకుంటున్నట్టు సమాచారం. ముందు ఒక కార్యక్రమం చేసి? ఆ హీట్ తగ్గకుండా జాగ్రత్తపడుతూ? అది కాస్త తగ్గుతుందనుకున్నప్పుడు మరో అస్త్రాన్ని బయటికి తీసి ఆ టెంపోని అలాగే మెయిన్‌టెయిన్ చేయాలనుకుంటున్నట్టు సమాచారం. ప్రతిపక్ష పార్టీగా?. ప్రభుత్వం మీద పోరాటానికి కలిసి వచ్చే ఏ అవకాశాన్ని వదులుకోకూడదన్నది బీఆర్ఎస్ భావన. ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ళ సమయం ఉన్నందున ఆరు నెలలకో పెద్ద బహిరంగ సభ పెట్టి డిక్లరేషన్స్ మీద పోరాటాలకు సిద్ధమవుతోంది కారు పార్టీ. దాన్ని అలా కొనసాగిస్తే? ఎన్నికల నాటికి బాగా ఉపయోగపడుతుందని లెక్కేలేస్తున్నారు.

# బీహార్‌లో నెల్లూరు యాత్రికుల బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం

**ప్రమాదంలో ముగ్గురు మరణించడం బాధాకరమన్న సీఎం**

**క్షతగాత్రులకు తక్షణ వైద్యసాయం అందించేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశం**

అమరావతి, జూన్ 08:- బీహార్‌లోని ఔరంగాబాద్ సమీపంలో నెల్లూరు జిల్లాకు చెందిన కాశీ యాత్ర టూరిస్ట్ బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ముగ్గురు చనిపోవడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు సానుభూతి తెలిపారు. ప్రమాద ఘటనపై అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. క్షతగాత్రులకు అందుతోన్న వైద్యంపై ఆరా తీశారు. నెల్లూరు జిల్లా నుంచి 46 మంది యాత్రికులతో కాశీ వెళ్లిన ఈ బస్సు ఔరంగాబాద్ వద్ద మరో వాహనాన్ని బలంగా ఢీకొట్టిందని అధికారులు సీఎంకు తెలిపారు. ఈ దుర్ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని, 15 మందికి గాయాలయ్యాయని వివరించారు. బీహార్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి బాధితులకు సాయం అందేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రమాదం నుంచి బయటపడిన యాత్రికులను స్వస్థలాలకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. సీఎం ఆదేశాల మేరకు బీహార్ ఉన్నతాధికారులతో పాటు అక్కడి స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో ఏపీ అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను గయాలోని అనుగ్రహ నారాయణ మగధ్ మెడికల్ కాలేజ్-హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న బాధితులంతా క్షేమంగానే ఉన్నారని అధికారులు తెలిపారు. యాత్రికులను స్వస్థలాలకు చేర్చే అంశంపై బీహార్ ప్రభుత్వంతో అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు.

# గ్రేటర్ లో టీడీపీ పోటీ...

హైదరాబాద్, జూన్ 8, ఎన్నికల్లో టిడిపి పోటీ చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బీజేపీని ఉద్దేశించి టిడిపి అక్కడ యాక్టివ్ అయ్యేందుకు అన్ని సన్నాహాలు చేసుకుంటున్నట్లు సమాచారం. తెలంగాణలో తెలుగుదేశం పార్టీలో పని చేసిన నేతలంతా ఇప్పుడు చంద్రబాబుకు టచ్ లోకి వస్తున్నట్లు సమాచారం. పార్టీని యాక్టివ్ చేస్తే చేరేందుకు సిద్ధంగా ఉన్నామని వారు తమ ప్రతిపాదనను చంద్రబాబు ఎదుట పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. అయితే మారిన పరిస్థితుల నేపథ్యంలోనే తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టారట చంద్రబాబు. ప్రస్తుతం అక్కడ పార్టీకి నాయకత్వం లేదు కానీ.. క్యాడర్ ఇప్పటికీ కొనసాగుతోంది. టిడిపి అభిమానులు కూడా ఎక్కువే. గ్రేటర్ తో పాటు సెటిలర్స్ ఉన్న జిల్లాలు చాలా ఉన్నాయి. అటువంటి చోట్ల మాత్రం టిడిపి పేరు ప్రముఖంగా వినిపిస్తూనే ఉంటుంది.మొన్న తెలంగాణలో పర్యటనకు వచ్చారు ప్రధాని నరేంద్ర మోడీ. దాదాపు పదివేల కోట్ల రూపాయల నిర్మాణాలకు సంబంధించి హైదరాబాదులో శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంటికి వెళ్లారు. చంద్రబాబుతో అయితే గంటల తరబడి చర్చించారు. అయితే దీని వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఏపీలో ఎన్డీఏ కూటమి నడుస్తోంది మూడు పార్టీలతో. తెలంగాణలో సైతం మూడు పార్టీలు ఏకతాటి పైకి వస్తే బాగుంటుంది అనే అభిప్రాయం ఉంది. అయితే గతంలో మాదిరిగా ప్రత్యేక రాష్ట్ర భావన లేదు. ఇప్పుడు అంతా అభివృద్ధి అజెండాగా సాగుతోంది తెలంగాణ రాజకీయం. తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేసేందుకు ఇదే సరైన సమయం అని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర పెద్దల ఆదేశాలతో గ్రేటర్ ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య పొత్తు ఉండబోతుందనేది ఒక అంచనాతెలుగుదేశం పార్టీకి తెలంగాణలో బలమైన కేడర్ ఉంది. ఎందుకంటే ఆ పార్టీ పుట్టింది తెలంగాణలో. ఎన్టీఆర్ బలమైన పునాదులు ఏర్పాటు చేశారు. అవి తెలంగాణలో ఎక్కువగా నాటుకున్నాయి కూడా. మధ్యలో ప్రత్యేక రాష్ట్రం వాదంతో తెలుగుదేశం కాస్త ఇబ్బంది పడింది. ప్రతి దానికి చంద్రబాబు బూచి ని చూపించి రాజకీయం చేశారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించి పుష్కరకాలం దాటుతున్న క్రమంలో క్రమేపి ప్రాంతీయ వాదం బలహీనపడుతోంది. అభివృద్ధి మంత్రం పతాక స్థాయికి చేరుకుంటుంది. అందుకే ఏపీ మాదిరిగా తెలంగాణలో సైతం ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కలిసి నడుస్తాయన్న ప్రచారం జరుగుతోంది.తెలంగాణలో ప్రస్తుతం అన్ని పార్టీల్లో ఉన్న నాయకులు ఎక్కువగా టిడిపి నుంచి వెళ్లిన వారి. గులాబీ పార్టీలో అయితే ఆ పార్టీ బాస్ కెసిఆర్ నుంచి దిగువ స్థాయి కేడర్ వరకు అంతా టిడిపి దే. కాంగ్రెస్ పార్టీలో కూడా మెజారిటీ నాయకత్వం టిడిపి నుంచి వెళ్ళింది. అయితే ఇప్పుడు గులాబీ పార్టీ పరిస్థితి బాగా లేకపోవడంతో.. ఆ పార్టీలో ఉన్న పూర్వపు టిడిపి నేతలు అంతా పూర్వాశ్రమం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారట. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేస్తే చేరేందుకు సిద్ధమవుతున్నారట. ఇప్పటికే చంద్రబాబుకు చాలామంది టచ్లోకి వచ్చారట. సరైన సమయం చూసి చెబుతానని బాబు చెప్పారట. చూడాలి మరి ఈ ప్రచారంలో నిజం ఎంత ఉందో

# బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి ?

**టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి కి మంగళం**

**ఇదే బాటలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు కూడా జరుగుతున్న ప్రణామాలు చూస్తుంటే నిజమే అనిపిస్తుంది**

**బాధ్యతల నుంచి విజయమ్మ రితేష్ రెడ్డిల తొలగింపు**

**టిడిపి అధిష్టానం లో శరవేగంగా కదులుతున్న పావులు**



ఏ అధికార కార్యక్రమం అయినా చైర్మన్ ఆధ్వర్యంలోనేసూర్యనారాయణ రెడ్డి డిసిసిబి చైర్మన్గా బాధ్యతలు చేపట్టి జూన్ 7 నాటికి సంవత్సరం

బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి బిజీ వేముల వీరారెడ్డి వారసత్వానికి బ్రేకులు పడ్డాయా ? నియోజకవర్గ ఇన్చార్జి రితేష్,రెడ్డిని అతని తల్లి మాజీ ఎమ్మెల్యే విజయమ్మను తెలుగుదేశం పార్టీ అధిష్టానం పక్కన పెట్టినట్లు విశ్వసనీయ సమాచారంకడప జిల్లా బద్వేల్ నియోజకవర్గ రాజకీయాలు ప్రస్తుతం అత్యంత ఆసక్తికరంగా మారాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఈ ప్రాంతాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని అధికార తెలుగుదేశం పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుత ఇన్ఛార్జ్ రితీష్ రెడ్డిని పక్కన పెట్టి, కొత్త నాయకత్వానికి బాధ్యతలు అప్పగించే యోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. వరుస ఓటములతో సతమతమవుతున్న పార్టీని గట్టెక్కించేందుకు డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. గడిచిన ఆరు ఎన్నికలుగా ఎదురవుతున్న పరాజయాలకు చెక్ పెట్టడమే లక్ష్యంగా టీడీపీ అడుగులు వేస్తోంది. రాబోయే వారం రోజుల్లో బద్వేల్ కొత్త ఇన్ఛార్జ్ ఎవరనే దానిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.టీడీపీ కంచుకోటలో వైసీపీ హవాఒకప్పుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి బలమైన కోటగా ఉండేది. దివంగత నేత వీరారెడ్డి హయాంలో ఇక్కడ టీడీపీ తిరుగులేని శక్తిగా వెలుగొందింది. అయితే, గత ఆరు ఎన్నికల నుంచి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. తొలుత కాంగ్రెస్, ఆ తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు ఇక్కడ పాగా వేశాయి. ముఖ్యంగా పులివెందుల తర్వాత బద్వేల్‌ను వైసీపీ తన రెండో కంచుకోటగా మార్చుకుంది. ప్రస్తుతానికి ఇక్కడ వైసీపీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తుండగా, టీడీపీ తన పూర్వ వైభవాన్ని చాటుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తోంది.వరుస పరాజయాలపై అధిష్టానం సీరియస్‌బద్వేల్ నియోజకవర్గంలో వీరారెడ్డి కుటుంబానికి టీడీపీ అధిష్టానం ఎప్పుడూ ప్రాధాన్యతనిస్తూనే వచ్చింది. ప్రస్తుత ఇన్ఛార్జ్ రితీష్ రెడ్డికి కూడా పార్టీ అండగా నిలిచింది. అంతేకాకుండా, ప్రస్తుత దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వీరారెడ్డి కుటుంబం దగ్గరి బంధువులు కావడంతో పరోక్షంగా కొంత సానుకూలత ఉంది. అయితే, వరుసగా ఆరు పర్యాయాలు ఓటమి పాలు కావడంతో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని నాయకత్వం ఈసారి కఠిన నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. సానుభూతి కంటే గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ భావిస్తోంది.మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఎంట్రీప్రస్తుత కడప డీసీసీబీ చైర్మన్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేరు బద్వేల్ రాజకీయాల్లో ప్రముఖంగా వినిపిస్తోంది. గతేడాది చివరలో టీడీపీ నిర్వహించిన ఐవీఆర్ఎస్ సర్వేలో రితీష్ రెడ్డితో పాటు సూర్యనారాయణ రెడ్డి పేరును కూడా ప్రజల ముందుకు తీసుకెళ్లారు. ఈ సర్వేలో సూర్యనారాయణ రెడ్డి వైపు మొగ్గు కనిపించడంతో అధిష్టానం ఆయనకే ఇన్ఛార్జ్ బాధ్యతలు అప్పగించేందుకు దాదాపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన పేరు ఖరారైందని పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.నేతల మధ్య పెరిగిన అంతరంకొత్త ఇన్ఛార్జ్ మార్పు వార్తలతో బద్వేల్ టీడీపీలో అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. ఇన్నాళ్లూ కలిసి తిరిగిన రితీష్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డిల మధ్య ఇప్పుడు దూరం పెరిగింది. నియోజకవర్గంలో "రితీష్ రెడ్డి వర్సెస్ సూర్యనారాయణ రెడ్డి" అన్నట్లుగా వర్గ పోరు మొదలైంది. ఒక వర్గం పాత నాయకత్వాన్నే కోరుకుంటుండగా, మెజారిటీ కేడర్ మార్పును కోరుకుంటూ సూర్యనారాయణ రెడ్డి పంచన చేరుతున్నారు. దీంతో సాధారణ కార్యకర్తలు ఎటు వెళ్లాలో తెలియక అయోమయంలో పడ్డారు.పోటీపడి కార్యక్రమాల నిర్వహణఅధిష్టానం దృష్టిలో పడేందుకు ఇద్దరు నేతలు నియోజకవర్గంలో భారీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యువతను ఆకట్టుకోవడానికి క్రికెట్ టోర్నమెంట్లు, గ్రామాల్లో ఎడ్లబండి పోటీలు వంటివి ఏర్పాటు చేస్తున్నారు. సంక్రాంతి పండుగ నుంచి ఈ పోటీ మరింత పెరిగింది. అయితే, ఇటీవల అమరావతిలో నారా లోకేష్ నిర్వహించిన ఆత్మీయ విందుకు బద్వేల్ నుంచి ఎవరినీ ఆహ్వానించకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇది మార్పునకు సంకేతమా లేక వ్యూహాత్మక మౌనమా అన్నది వేచి చూడాలి.త్వరలో అధికారిక ప్రకటనబద్వేల్ కొత్త ఇన్ఛార్జ్ నియామకంపై ఉత్కంఠ త్వరలోనే తొలగిపోనుంది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, మరో వారం రోజుల్లోనే టీడీపీ అధిష్టానం నుంచి స్పష్టమైన ప్రకటన రానుంది. మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేరు దాదాపు ఖరారైనట్లు సమాచారం అందుతుండటంతో ఆయన అనుచరులు ఇప్పటికే సంబరాలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మార్పు బద్వేల్‌లో టీడీపీకి పూర్వ వైభవం తెస్తుందా లేదా అన్నది చూడాలి.

# కౌతాళంలో న్యూ గోల్డెన్ బేకరీ ప్రారంభం



కౌతాళం :కౌతాళం లో కొత్తగా గోల్డెన్ బేకరీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సిఐ యుగంధర్ రిబ్బన్ కట్ చేసి షాప్ ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చక్కనైన నాణ్యమైన రుచులు అందించాలని బేకరీ షాపులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు. ఈగలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బేకరీ యజమాని కు సూచించారు.కొత్త గా ఓపెన్ అయిన బేకరీ షాప్ కు పలువురు నాయకులు కు శాలువా కప్పి స్వీట్లు అందించారు.అనంతరం బేకరీ షాప్ కు వచ్చిన గ్రామ ప్రజలు కు వారికి చాక్లెట్స్ కేక్ పంచిపెట్టారు.

# కామారెడ్డిలో యూరియా కష్టాలు

కామారెడ్డి జిల్లాలో రైతులు యూరియా దొరకక ఇబ్బంది పడుతున్నారు. యాప్ విధానం ద్వారా యూరియాను బుక్ చేసుకోవడం కష్టమవుతుందంటూ సొసైటీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. యూరియాను యాప్ విధానం ద్వారా అందించడం రద్దుచేసి మ్యానువల్ పద్ధతిలో అందించాలని రైతుల డిమాండ్. సదాశివ నగర్ మండలం పద్మా జీవాడి ఎక్స్ రోడ్ సొసైటీ ముందు ఆందోళనకు దిగారు. యూరియా బ్లాక్ మార్కెట్లకు తరలిపోతుందని, కాంగ్రెస్ నాయకులకు కనుసన్నల్లోనే యూరియా అందజేస్తున్నారని సొసైటీ ముందు నిరసన తెలిపారు. సదాశివ నగర్ మండలంలో ఏ ఒక్క సొసైటీలో యూరియా దొరకడంలేదు. బాన్సువాడ నియోజకవర్గంలోని నరసుర్లాబాద్, బీర్కూర్ మండలంలోని రైతులకు దొరకడంలేదు. మహారాష్ట్రలోని దెగ్లూరు నుండి యూరియాను రైతులు బ్లాక్ మార్కెట్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు.

## రాజ్యసభకు నామినేషన్లు

అమరావతి, 08, జూన్ రాజ్యసభ ఎంపీ అభ్యర్థులుగా తెలుగు దేశం పార్టీ తరుపున సానా సతీష్, బాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్ లు నామినేషన్ లు దాఖలు చేశారు. సోమవారం అమరావతి అసెంబ్లీ భవనంలో సానా సతీష్,బాష్యం రామకృష్ణ,చింతకాయల విజయ్ లు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణికి అందచేశారు.

## మద్యం మత్తులో తెలుగు తమ్ముళ్ల వీరంగం

కుప్పంలో మద్యం మత్తులో తెలుగు తమ్ముళ్లు వీరంగం సృష్టించారు. ప్యాలస్ రోడ్డులో ఉన్న నాయుడు రెస్టారెంట్ ఎదుట ఓ వ్యక్తిని చితకబాదారు.. మద్యం మత్తులో ఓ వ్యక్తి పై నలుగురు యువకులు దాడి చేసారు. రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన ఓ కారును యువకుటు మరో కారుతో టచ్ చేసారు. దీంతో కారు దెబ్బతిందని కారులో వచ్చిన యువకులకు కారు యజమాని చెప్పాడు.దీంతో ఆగ్రహించిన యువకులు వ్యక్తిపై దాడికి దిగారు. ఈ ఘర్షణలో కుప్పం మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ సురేష్ కుమారుడు, తదితరులు వున్నట్లు సమాచారం.

## శంకర విద్యాలయ స్కూల్ తొలగించాలి.

శక్తి సాయి నగర్ లో శంకర విద్యాలయ స్కూల్ ఏ యూనిట్ ఆఫ్ శాండిల్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కూల్ ను తక్షణమే కాలనీ నుంచి తొలగించాలని శక్తి సాయి నగర్ కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం శంకర విద్యాలయ స్కూల్ ఎదుట కాలనీవాసులు పెద్ద ఎత్తున చేరి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి స్కూలు ఇక్కడ ఏర్పాటు చేయొద్దని పోరాటాలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ క్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి డీఈఓ, మండల అధికారి ఎంఈఓ కు సైతం ఫిర్యాదులు చేసినట్లు వివరించారు. తాము ఎన్ని ఫిర్యాదు చేసినా కూడా అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. స్కూల్ ని ఇక్కడ ఏర్పాటు చేయడం వల్ల కాలనీవాసులకు పెద్ద ఎత్తున ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. కాలనీలో రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని నిర్మించిన భవనంలో కమర్షియల్ గా స్కూల్ ఏర్పాటు చేయడం కూడా చట్ట విరుద్ధమని దీనిపైన కూడా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే స్కూలును కాలనీ నుంచి తీసివేయాలని లేనియెడల పెద్ద ఎత్తున కాలనీవాసులు అందరం నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

## టీడీపీ సభ్యులు ఏకగ్రీవం

విజయవాడ, జూన్ 8, (న్యూస్ పల్స్) ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరఫున రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపికైన సానా సతీష్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ సోమవారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో కలిసి వారు తమ నామినేషన్లను సమర్పించారు. అంతకుముందు, వారు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ముగ్గురి పేర్లను ఖరారు చేసి, వారికి బీ-ఫారాలను అందజేశారు. సామాజిక సమీకరణాలు, పార్టీ పట్ల విధేయతను పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గానికి చెందిన సాన సతీష్‌కు తిరిగి అవకాశం కల్పించగా, యువతకు ప్రాతినిధ్యంగా చింతకాయల విజయ్‌ను, పార్టీకి సుదీర్ఘకాలంగా అండగా ఉంటున్న విద్యావేత్త భాష్యం రామకృష్ణను అభ్యర్థులుగా ఎంపిక చేశారు. కాకినాడకు చెందిన సాన సతీష్ ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ, ప్రతిపక్షంలో ఉన్న కష్టకాలంలోనూ పార్టీకి ఆర్థికంగా, నైతికంగా అండగా నిలిచారు.

# తమను దూషించిన వారు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి.

### కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.

### లేనిపక్షంలో రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం.

తమను దూషించిన సెంట్రింగ్ కార్మిక సంఘాల పై చర్యలు తీసుకోవాలంటూ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లో భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో ఆగ్రహం వ్యక్తమైంది. పోచారం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో కార్మికులు సోమవారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. నిర్మాణ రంగంలో రక్తాన్ని చెమటగా మార్చే కార్మికులను దళారీలు, మోసగాళ్లు అంటూ సెంట్రింగ్ కార్మిక సంఘాలు చేసిన అనుచిత వ్యాఖ్యలపై కార్మిక లోకం భగ్గుమంది. భవన నిర్మాణ కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడితే సహించేది లేదని మేస్త్రీల సంఘం నేతలు హెచ్చరిస్తున్నారు. ఘట్కేసర్ సర్కిల్, 8వ డివిజన్ పోచారం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో సోమవారం ఉదయం నుంచే వాతావరణం వేడెక్కింది. తమను దుర్భాషలాడిన సెంట్రింగ్ సంఘాల వారికి వ్యతిరేకంగా కార్మికులు రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్ప కాలనీ భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీల సంఘం అధ్యక్షుడు తిరుమలయ్య మాట్లాడుతూ... రాత్రింబవళ్లు కష్టపడి భవనాలు నిర్మించే కార్మికులను కొందరు నోటికొచ్చినట్లు దూషించడం దారుణమన్నారు. ఈ నిరసన కేవలం కాలనీకే పరిమితం కాదని, రాష్ట్ర రాజధాని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మహా ధర్నాకు మద్దతుగా ఈ ర్యాలీ చేపట్టామని నేతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మేస్త్రీల సంఘం పెద్దలు, కార్మిక సంఘాల నేతల సూచనల ప్రకారం... న్యాయం జరిగే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, అవసరమైతే నిర్మాణ పనులన్నింటినీ బంద్ చేసి నిరసనను ఉధృతం చేస్తామని కార్మిక నేతలు ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అవునా నిర్మాణ కార్మికుల మేస్త్రి సంఘం ఉపాధ్యక్షుడు కీల భాస్కర్, ప్రధాన కార్యదర్శి మద్దూరి శ్రీను, కోశాధికారి ఈ. ఉపేందర్, ప్రచార కార్యదర్శి ఎం. శేఖర్ మరియు కమిటీ సలహాదారులు ఎస్.కె. ఆలీ భాయ్, సైదులు, డి.వి. కృష్ణ మరియు భవన నిర్మాణ కార్మికులు మేస్త్రీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యాధునిక సౌకర్యాలతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో అత్యాధునిక సౌకర్యాలతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ.110 కోట్లు కేటాయించగా, అందులో తొలి విడతగా రూ.50 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. సోమవారం అంబేద్కర్ భవన్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు పది అంతస్తుల్లో నిర్మించనున్న ఈ నాలెడ్జ్ సెంటర్ నిరుపేద విద్యార్థులకు ఉన్నత స్థాయి శిక్షణ అందించే కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని భట్టి తెలిపారు. ఇందులో శిక్షణ తరగతులు, ఆధునిక డిజిటల్ లైబ్రరీ, వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులతో సెమినార్లు, చర్చా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు, యువతకు విజ్ఞానాన్ని పంచుతామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యా, ఉపాధి అవకాశాల విస్తరణకు ఈ కేంద్రాలు దోహదపడతాయని అన్నారు. అదే విధంగా, నింబోలి అడ్డలోని ఎస్సీ హాస్టల్‌ను ఆధునికీకరిస్తున్నామని, దానికి "బాబు జగ్జీవన్ రామ్ భవన్"గా నామకరణం చేయనున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

హైదరాబాద్ సిపిఎం ఆధ్వర్యంలో రెండు రోజుల యువజన సమ్మేళనం జరగనుంది. ఈ నెల 16, 17 తేదీల్లో కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ హాలులో యువజన సమ్మేళనం జరగనుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు.

కక్రోజ్ పార్టీ పేరుతో యూత్ నిరసన వ్యక్తం చేస్తుంది. ఈ సమ్మేళనంలో యువజన సమస్యలపై చర్చించడంతోపాటు భవిష్యత్తు కార్యచరణ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత భవిష్యత్ పై దృష్టి పెట్టటడంలేదు. ప్రభుత్వం రంగంలో 60లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేటు పరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. రైల్వేస్ లో 10లక్షల ఖాళీలు ఉన్నాయి. రాజీవ్ యువ వికాసం ప్రకటించి దానికి నిధులు కేటాయించటం లేదు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ఎస్సీ ఎస్టీసంక్షేమం నిర్వీర్యం అయ్యాయని ఆయన ఆరోపించారు..

## బుధవారం సీఎంలు, డిప్యుటీ సీఎంలతో ప్రధాని మోదీ భేటీ - చంద్రబాబు, పవన్ హాజరు - సంచలన నిర్ణయాలుంటాయా?

న్యూఢిల్లీ, జూన్ 8, (న్యూస్ పల్స్) జాతీయ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఎన్డీయే ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల విందు సమావేశం జూన్ 10న ఢిల్లీ వేదికగా జరగబోతోంది. దేశ రాజధానిలోని అశోకా హోటల్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ హై-లెవెల్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కీలక భేటీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం ఢిల్లీ పయనం కానున్నారు. కేంద్రంలో మోదీ 3.0 ప్రభుత్వం కొలువుదీరి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలో జరుగుతున్న ఈ సమావేశం తీవ్ర రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ పీఠంపై నరేంద్ర మోదీ నిరంతరాయంగా 12 సంవత్సరాల పరిపాలనను పూర్తి చేసుకుని , దేశ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘకాలం పాటు ఎన్నికైన ప్రధానిగా ఒక అరుదైన మైలురాయిని అధిగమించారు. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని ఎన్డీయే కూటమి తరఫున ప్రధాని మోదీని ఈ సమావేశంలో ఘనంగా సత్కరించనున్నారు. విశేషం ఏమిటంటే.. ప్రధాని మోదీ నాయకత్వాన్ని, గత 12 ఏళ్ల పరిపాలనా విజయాలను అభినందిస్తూ ప్రవేశపెట్టే ప్రత్యేక తీర్మానాన్ని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా ప్రతిపాదించనున్నారు. దీనిని కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాల నేతలు బలపరుస్తారు. రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు రాబోయే మరో కీలక అంశం కేంద్ర మంత్రివర్గ విస్తరణ , మార్పు చేర్పులు . మోదీ 3.0 ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జరగబోయే మొదటి ప్రధాన మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఇదే. జూన్ రెండో వారంలోనే ఈ విస్తరణ ఉంటుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ కారణంగానే ఎన్డీయే కూటమిలో అత్యంత కీలక భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీకి కేంద్ర క్యాబినెట్‌లో అదనపు బెర్తులు, మరింత ప్రాధాన్యత గల పోర్ట్‌ఫోలియోలు దక్కే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ప్రధానితో ప్రత్యేకంగా చర్చించే వీలుంది. కేవలం రాజకీయాలే కాకుండా, రాబోయే రోజుల్లో దేశాన్ని ఆర్థికంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు వికసిత్ భారత్ 2047 ఎజెండాపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించనున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టులను ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో క్షేత్రస్థాయికి ఎలా సమర్థవంతంగా తీసుకెళ్లాలనే దానిపై ముఖ్యమంత్రులకు ప్రధాని మోదీ దిశానిర్దేశం చేయనున్నారు. కేంద్ర-రాష్ట్రాల మధ్య మరింత మెరుగైన సమన్వయం సాధించడంపై ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్, దేవేంద్ర ఫడ్నవీస్, హిమంత బిస్వా శర్మ తదితరులతో కలిసి చంద్రబాబు, పవన్ ఆలోచనలు పంచుకోనున్నారు. కేంద్రంతో ఉన్న సత్సంబంధాలను ఉపయోగించుకుని రాష్ట్ర పునర్నిర్మాణానికి అవసరమైన మరిన్ని రాయితీలను రాబట్టడమే లక్ష్యంగా చంద్రబాబు-పవన్ జోడీ ఈ పర్యటనలో వ్యూహాత్మకంగా అడుగులు వేయబోతోంది. ఎన్డీయే పటిష్టతను చాటే ఈ లంచ్ మీటింగ్ అనంతరం లీడర్లందరితో కలిసి ప్రధాని మోదీ గ్రూప్ ఫోటో సెషన్‌లో పాల్గొంటారు.

ఢిల్లీకి పవన్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ర ఢిల్లీకి వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జూన్ 10వ తేదీన ఢిల్లీలో నిర్వహించనున్న ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల ఉన్నత స్థాయి సమావేశానికి వీరిద్దరూ హాజరుకానున్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ సమావేశాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు. ఈ కీలక భేటీలో కేంద్ర ప్రభుత్వ రెండేళ్ల పాలన, భవిష్యత్తు కార్యాచరణతో పాటు త్వరలో జరగబోయే కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ (కేంద్ర మంత్రివర్గ విస్తరణ) పై కూడా ప్రధానంగా చర్చించే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంల దిల్లీ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

## సెల్ టవర్ కు వ్యతిరేకంగా స్థానికుల ధర్నా

సికింద్రాబాద్ సెల్ టవర్ ఏర్పాటుకు వ్యతిరేకంగా కాంటోన్మెంట్ బోర్డు కార్యాలయం ముందు స్థానికులు ధర్నా చేశారు. కాంటోన్మెంట్ లోని భూసరెడ్డి గూడలో సెల్ టవర్ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ఈ సెల్ టవర్ ఏర్పాటు వలన భూసరెడ్డి గూడ, ఎల్ ఐ సీ కాలనీ, భాస్కర్ రావు గార్డెన్ తదితర ప్రాంతాల ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందన్నారు. డీసీపీ కి, బోర్డు సీఈఓ కు గతంలోనే పిర్యాదు చేయడం జరిగిందని, కానీ పని ఆపకుండా యధావిధిగా సాగితుందని, సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్న స్థలం కూడా ఎయిర్ లైన్స్ కు సంబంధించినదని వివాదంలో ఉన్నదని చెప్పారు. అటువంటి స్థలంలో సెల్ టవర్ ఏర్పాటుకు అనుమతులు ఏ విదంగా ఇచ్చారని ప్రశ్నించారు. ఇప్పుయికైనా పూనుకొని సెల్ టవర్ ఏర్పాటును విరమింప చేయాలని సీఈఓ కు విజ్ఞప్తి చేసారు.

## ఆకాశనంటిన చేపల ధరలు



హైదరాబాద్‌మృగ శిర కార్తె ను పురస్కరించుకుని హైదరాబాద్ మార్కెట్ లో చేపల ధరలు ఆకాశానంటాయి. గుడి మల్కాపూర్ మార్కెట్ లో చేపలు కొనేందుకు ప్రజలు ఎగబడ్డారు. పాంప్లేట్ 140. రాయి చేపలు 180. మరల్ 450 రూపాయలు కిలో అమ్ముతున్నారు. ధరలు పెరగడంతో జనాల పై భారం పడుతుందని ఆందోళన చెందుతున్నారు.

## తార్నాక లో స్వచ్ఛ ఆటో ట్రాలీ డ్రైవర్లు మరియు కార్మికుల నిరసన

నగరంలో వ్యర్థాల నిర్వహణ బాధ్యతలు చేపట్టిన రాంకీ సంస్థకు కమర్షియల్ కు చెందిన చెత్త సేకరణ ను అప్పగిస్తే చేసిన తమ ఉపాధి దెబ్బతింటుందని స్వచ్ఛ ఆటో కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. స్వచ్ఛ ఆటో ట్రాలీ డ్రైవర్లు మరియు కార్మికులు తార్నాక లోని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పోరేషన్ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. "రాంకీ, గో బ్యాక్" " అంటూ నినాదాలు చేశారు. వాణిజ్య సంస్థల నుండి చెత్త సేకరణ బాధ్యతను సదరు సంస్థకు అప్పగించిన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చిన్న వాణిజ్య సంస్థలకు కూడా నోటీసులు జారీ చేసి, తమ చెత్తను ఆ సంస్థకే అప్పగించాలని రాంకీ ప్రయత్నించడం తమ జీవనోపాధిపై దెబ్బ కొట్టే చర్య అని అన్నారు. ప్రభుత్వం తగిన చర్య తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకి దిగుతామని స్వచ్ఛ ఆటో కార్మికుల హెచ్చరించారు...

## నిలోఫర్ లో వైద్యులు నిరసన

హైదరాబాద్ నిలోఫర్ ఆస్పత్రిలో పీజీ వైద్యుడిపై రోగి సహాయకుడి దాడి చేయడాన్ని నిరసిస్తూ, పీజీ వైద్యులు విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. మూడు రోజులక్రితం డాక్టర్స్ పై దాడి జరిగినా అధికారులు, పోలీసులు పట్టించుకోలేదని వారన్నారు. పిజి విద్య విద్యార్థులపై రోగి సహాయకులు దాడి చేయడాని నిరసిస్తూ...దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతున్న బాలికను ఆసుపత్రికి తీసుకొొచ్చారు. వచ్చిన మొదటి రోజునుండి బాలిక తాలూకు కుటుంబసభ్యులు ఐసీయూలో పదుల సంఖ్యలో వచ్చి తీవ్ర ఇబ్బందులు పెట్టారు. శని వారం అర్ధరాత్రి రోగి సహాయకుడు ఐసీయూలోకి వచ్చి వాగ్వాదం చేసి డాక్టర్ పై రోగి సహాయకుడు దాడికి దిగారు. వెంటనే స్పీఎఫ్ పోలీసులకు పిర్యాదు చేసారని అన్నారు.

ఎస్పిఎఫ్ పోలీసులు డాక్టర్స్ కు కాకుండా దాడికి పాల్పడిన వారికే మద్దత్తు పలకడానికి పిజి వైద్యులు తీవ్రంగా ఖండించారు నాంపల్లి పోలీసులకు పిర్యాదు చేసిన ...అప్పటికి పోలీసులు పట్టించుకోకపోవడం తో పిజి వైద్యులు వీధులు బహిష్కరించి ఆందోళ చేపట్టారు.

## బోల్లారం లో చైన్ స్నాచింగ్

మేడ్చల్ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామున చోరీ కలకలం రేపింది. చింతల బజార్ గంగపుత్ర సంఘం వెనుక కాలనీలో ఘటన జరిగింది. ఇంటి ముందు వాకిలి ఊడుస్తున్న మహిళపై దుండగుడి దాడి జరిగింది. ముఖంపై మత్తు పౌడర్ చల్లి బంగారు పుస్తెలతాడు అపహరణ జరిగింది. బాధితురాలు రాంప్రసాద్ భార్య.. సుమారు 7 తులాల బంగారం చోరీ అయింది. సమాచారం అందుకున్న వెంటనే బొల్లారం పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దుండగుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ముషీరాబాద్ లో పెద్ద ఎత్తున చేపల అమ్మకాలు

హైదరాబాద్ మృగశిర కార్తె సందర్భంగా నగరంలోని అతిపెద్దదైన ముషీరాబాద్ చేపల మార్కెట్లో పెద్ద ఎత్తున చేపల అమ్మకాలు కొనసాగాయి. స్థానికులతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, చిరు వ్యాపారులు పెద్ద ఎత్తున మార్కెట్కు తరలివచ్చి చేపలు కొనుగోలు చేశారు .దీంతో మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము రెండు గంటల నుంచి వ్యాపారాన్ని ప్రారంభించారు. మృగశిర కార్తె సోమవారం రావడం వల్ల అమ్మకాలు కొంత తగ్గాయని స్థానిక గంగపుత్ర సంఘం నాయకుడు జీ. ప్రసాద్ తెలిపారు. కొనుగోలుదారులు మోసపోకుండా తూనికల కొలతల శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మోసాలకు పాల్పడుతున్న వ్యాపారులపై కేసులు నమోదు చేశారుపోలీసులు

# ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధిజూన్ 8** ములుగుసోమవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు.

అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.డి. సలీం, డిప్యూటీ తహసీల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, మెరుగైన వసతి కల్పించాలి

## పాఠశాలలు, వసతి గృహాల పునఃప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 8 కలెక్టరేట్**సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, ఎం. సంపత్ రావుతో కలిసి పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా విద్యాలయాలు, వసతి గృహాల పునఃప్రారంభంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశానికి హైదరాబాద్ నుంచి టెలిఫోన్ ద్వారా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై అధికారులకు దిశానిర్దేశం చేశారు.



ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఫోన్ ద్వారా మాట్లాడుతూ విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి పాఠశాల, వసతి గృహంలో అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అన్ని విద్యాసంస్థల భవనాలు, తరగతి గదులు, వసతి గృహ గదులు, వంటశాలలు, భోజనశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి ట్యాంకులను పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా పాఠశాల ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమల నివారణ కోసం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.అధికారులు వసతి గృహాలు, పాఠశాలలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సామాజిక సేవ, సంస్కృతి, సంప్రదాయాలు, మంచి అలవాట్లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. "నమస్కారం -- మన సంస్కారం" అనే భావనను విద్యార్థుల్లో పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.శ్రమదానం, విజ్ఞాన విహారయాత్రలు నిర్వహించాలని, జిల్లాలోని ప్రముఖ పర్యాటక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాల ప్రాముఖ్యత, స్థల పురాణాలను విద్యార్థులకు తెలియజేసే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఆదివాసీ, గిరిజన విద్యార్థుల భాష, సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ విద్యా కార్యక్రమాలు నిర్వహించాలని, వారి స్థానిక సంస్కృతిని పరిరక్షించే బాధ్యత బోధన, బోధనేతర సిబ్బందిపై ఉందని మంత్రి పేర్కొన్నారు.

వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, బియ్యం, కూరగాయలు, గుడ్లు, ఇతర సరుకుల నిల్వలను పరిశీలించాలని ఆదేశించారు. వంటశాలల్లో పరిశుభ్రత పాటిస్తూ ఆహార భద్రత ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు.పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేసిన జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ప్రతి పాఠశాల, వసతి గృహాన్ని అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పునఃప్రారంభానికి పాఠశాలలు, వసతి గృహాలను అన్ని వసతులతో సిద్ధం చేయాలని, ఆర్ఓ ప్లాంట్ల పనితీరు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, తాగునీటి సరఫరా తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.

వైద్య ఆరోగ్య, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పాఠశాలల్లో వైద్య శిబిరాలు, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.పాఠశాలల పరిసరాల్లో పొదలు, చెత్త, మురుగు నిల్వలు తొలగించాలని, మరుగుదొడ్లు వినియోగానికి అనుకూలంగా ఉండేలా మరమ్మతులు పూర్తి చేయాలని తెలిపారు. బాలికల వసతి గృహాలు, పాఠశాలల్లో ప్రత్యేక పరిశుభ్రత, భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

తాగునీటి సరఫరా నిరంతరాయంగా ఉండాలని, నీటి నాణ్యతను పరీక్షించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, లైట్లు, స్విచ్ బోర్డులు, విద్యుత్ వైరింగ్‌ను పరిశీలించి లోపాలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వర్షాకాలంలో ప్రమాదాలు జరగకుండా భవనాల భద్రతను కూడా తనిఖీ చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రవి కుమార్, ఆర్డీవో కృష్ణవేణి, , వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బంగారం కోసం ఉన్న బంగారాన్ని పోగొట్టుకున్న బాధితులు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 8**టూరునాగారం ఏజెన్సీలో బంగారం దోచుకెళుతున్న మహిళ ముఠా సంచారం.

మాయ మాటలతో మహిళలను బురిడీ కొట్టిస్తున్న బంగారం నకిలీ మహిళా ముఠ మహిళలకు బంగారం అంటే ఆశతో భర్తలను సైతం ముప్పతిప్పలు పెట్టి పరిస్థితులలో అధిక బంగారం ఇస్తానంటే ఆశపడని మహిళలు ఎవరుభర్తలు లోని సమయంలో ఇంట్లో కి చోరవడి మహిళలకు 10,000 ఇస్తే లక్ష 20,000 ఇస్తే రెండు లక్షలు ఇస్తామంటూ వసూలు చేస్తున్న ముఠా.

బంగారం ఆశకు ఆశపడి ఉన్న బంగారాన్ని పోగొట్టుకున్న బాధితులు

గుప్త నిధుల తవ్వకాల వీడియోని ఆసరాగా చూపించి నగతు ఇస్తే బంగారం ఇస్తామంటూ లక్షల్లో

డబ్బులు వసూలు చేస్తున్న ముఠా .

మాయమాటలు చెబుతున్న వీడియోస్ బయటకు రావడంతో బయటపడ్డ ముఠా వ్యవహారం.

అమాయకపు మహిళలను మోసం చేస్తున్న ముఠా పై కేసులు నమోదు చేయాలని కోరుకుంటున్న గ్రామస్తులు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం అందించాలి. జిల్లా కలెక్టర్ భోర్ఘడే హేమంత్ సహదేవరావు.

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 8** కలెక్టరేట్సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.



ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 64 దరఖాస్తులు రాగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 20, పెన్షన్లకు 17, ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తులు అందాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని, ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, ఎం. సంపత్ రావు, డీఆర్ఓ రవి కుమార్, ఆర్డీఓ కృష్ణవేణి, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి -ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్



**జహీరాబాద్, జూన్ 8 ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ పేర్కొన్నారు. జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని పస్తాపూర్ లో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల్లో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని గుర్తు చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ పంపులు ఇచ్చి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడుతున్నామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని 15000 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యూనుస్, కమిషనర్ ప్రభాకర్, వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.





# రైతులకు తెలియకుండా రెవెన్యూ రికార్డుల్లో పేర్లు మార్చడం అన్యాయం.

## TSIIC పేరుతో జరిగిన మార్పులను మర్చి రైతుల పేర్లు నమోదు చేయాలి.

### ప్రజావాణిలో ఎల్గోయి రైతుల వినతి

**జహీరాబాద్, జూన్ 8: ప్రజాబలం ప్రతినిధి:** ఝరాసంగం మండలం ఎల్గోయి గ్రామ రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, నోటీసులు జారీ చేయకుండా రెవెన్యూ రికార్డుల్లో ఉన్న పట్టాదారుల పేర్ల స్థానంలో TSIIC పేరు నమోదు చేయడం తీవ్ర అన్యాయమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. రాంచందర్ అన్నారు. ఈ అంశంపై సోమవారం జహీరాబాద్ ప్రజావాణిలో ఎల్గోయి గ్రామ రైతుల తరపున వినతిపత్రం సమర్పించారు. రైతుల భూములకు సంబంధించిన రికార్డుల్లో మార్పులు ఏ తేదీన జరిగాయి, ఎవరి ఆదేశాల మేరకు జరిగాయి, ఏ చట్టపరమైన నిబంధనల ప్రకారం పట్టాదారుల పేర్లు తొలగించి TSIIC పేరు నమోదు చేశారనే విషయాలను వెల్లడించాలని కోరారు.



అలాగే సంబంధిత ఉత్తర్వులు, ఫైల్ నోటింగ్స్, ప్రక్రియ పత్రాలు, రైతులకు జారీ చేసిన నోటీసుల ప్రతులను అందించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల అభ్యంతరాలు స్వీకరించకుండా ఏకపక్షంగా రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేయడం రైతుల ఆస్తి హక్కులను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు.

ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి పూర్తి వివరాలను వెల్లడించి రైతులకు న్యాయం చేయాలని ప్రజావాణి అధికారులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలను మానుకోవాలని కోరిన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అంజన్న, మాటూరు గోపాల్, యునుస్, ఖైరత్ అలీ, మచుకూరి శివన్న, మొన్నప్ప, తెలుగు వెంకట్, గంగప్ప తదితర రైతులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ మీదుగా బుల్లెట్ ట్రైన్ ఏర్పాటుకు కృషి

### బిఆర్ఎస్ కౌన్సిలర్ ల వినతితో ఎంపీ స్పందన



**జహీరాబాద్, జూన్ 8 ప్రజాబలం ప్రతినిధి:** జిల్లాలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న జహీరాబాద్ పట్టణం మీదుగా బుల్లెట్ ట్రైన్ వెళ్లేలా కృషి చేస్తానని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీ కి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ముంబై - హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ జహీరాబాద్ మీదుగా వెళ్లేలా చూడాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో జహీరాబాద్ మీదుగా బుల్లెట్ ట్రైన్ వెళ్తుందని ప్రచారం జరిగినప్పటికీ తాజాగా రైల్వే అధికారులు విడుదల చేసిన డిపిఆర్లో జహీరాబాద్ ను తొలగించి వికారాబాద్ మీదుగా బుల్లెట్ ట్రైన్ మళ్లించడం దారుణం అన్నారు. స్పందించిన ఎంపీ మాట్లాడుతూ రైల్వే అధికారులతో పూర్తి వివరాలు తెలుసుకుని పార్లమెంటులో బుల్లెట్ ట్రైన్ జహీరాబాద్ మీదుగా వెళ్లేలా పోరాటం చేస్తానని వెల్లడించారు. వినతి పత్రం అందజేసిన వారిలో కౌన్సిలర్లు తంజిమ్, ప్రేమలత, నామ స్రవంతి రవి కిరణ్, మజ్జిగ సుజిత విశ్వేశ్వర్ ,పెద్దబ్బాయి మైపాల్, పర్వీన్, పర్వీన్ బేగం, గౌస్ ఉద్దీన్ గౌరీ, పాండు, జహీద్, జాకీర్, విజయ రాజు, దీపక్ ఉన్నారు.

# ఆహారం చేతితో తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 08 ( ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ప్రస్తుత కాలంలో ఆహారాన్ని, స్పూన్లు, ఫోర్కులతో, తినడం అలవాటు చేసుకుంటున్నారు, స్పూన్లతో కంటే చేతితో తింటేనే, చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు, చేతితో భోజనం చేయడం వల్ల, ఇంద్రియాలకు జీర్ణ క్రియ, చాలా ఉపయోగకరంగా ఉంటుందంట, మనం భోజనం చేతితో తినడం వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో ఇప్పుడు చూద్దాం, బొటన వేలులో అగ్నితత్వం, చూపుడు వేలులో వాయుతత్వం, మధ్య వేలు ఆకాశం, ఉంగరపు వేలు భూమి, చిటికెన వేలు జలతత్వం, ఈ ఐదు రకాల స్పర్శ ఉన్న వేళ్ళు,ఆహారానికి తగిలినప్పుడు, జీవశక్తి ఉత్తేజితం అవుతుంది, చేతి వేళ్లతో తినడం వల్ల, జీర్ణక్రియను ప్రేరేపిస్తుంది, నోటి,పొట్టలోని, ఎంజైమ్లు, రసాల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడంలో కూడా హెల్ప్ చేస్తుంది, దీనివల్ల అజీర్తి, గ్యాస్, ఉబ్బరం, తగ్గుతుందట .....

## ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం

శ్రీకాకుళం నుండి తిరుపతి వరకు ఆంధ్రప్రదేశ్ తీరం వెంబడి ఏర్పడిన ద్రోణి ప్రభావంతో కోస్తా ఆంధ్ర, రాయలసీమలలో ఈ సాయంత్రం మరియు రాత్రి సమయాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.ప్రధానంగా విజయవాడ, తిరుపతి, ఎన్టీఆర్, ఏలూరు, పల్నాడు మరియు కర్నూలు జిల్లాల్లో మంచి వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.ఇతర జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురవవచ్చని అంచనా వేస్తుండగా, విశాఖపట్నం నగరంలో మాత్రం వాతావరణం పొడిగా ఉండి నగర శివారులో మాత్రమే స్వల్పంగా వర్షం పడే సూచనలు ఉన్నాయి.

# అడుగు ముందుకు పడని మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు

**(సి.హెచ్.ప్రతాప్)**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చడమే కాకుండా పర్యావరణ సమతుల్యతను సాధించేందుకు ఉద్దేశించిన ఒక బృహత్తర ప్రణాళిక. 2026 మార్చిలో ఈ ప్రాజెక్టు కు ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు మొదటి దశ పనులను సుమారు రూ.7,055 కోట్ల భారీ పెట్టుబడితో 21 కిలోమీటర్ల పొడవునా ప్రారంభించాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. ఇందులో భాగంగా గండిపేట నుండి గౌరెల్లి వరకు 51 కిలోమీటర్ల మేర అత్యాధునిక ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఈ ప్రాజెక్టు వల్ల ఇళ్లు మరియు జీవనోపాధి కోల్పోయే నిర్వాసితులకు తక్షణ సహాయం కింద రూ.37.50 కోట్ల నిధులను విడుదల చేయడంతో పాటు, వారికి బదులుగా ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ రూపంలో నష్టపరిహారం అందించాలని ప్రభుత్వం వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది.

ఇంతటి భారీ ప్రాజెక్టు అమలులో ప్రభుత్వం ప్రస్తుతం పలు కీలకమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రాజెక్టు నిర్మాణానికి అత్యంత అవసరమైన 50 ఎకరాల భూమి సేకరణ ప్రక్రియలో స్థానిక ప్రజల నుండి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా దశాబ్దాలుగా మూసీ నదిగర్భంలో మరియు దాని పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న వేలాది కుటుంబాలను ఖాళీ చేయించడం, వారికి ప్రత్యామ్నాయ వసతులు కల్పించి పునరావాసం కల్పించడం అత్యంత సంక్లిష్టమైన సమస్యగా మారింది. సాంకేతికంగా చూస్తే, వర్షాకాలంలో వచ్చే భారీ వరదలను తట్టుకునేలా, నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా ఫ్లడ్ ప్లెయిన్ ఏరియాను సమర్థవంతంగా నిర్వహించడం ఇంజనీరింగ్ విభాగాలకు పెద్ద సవాలుగా నిలిచింది. వీటితో పాటు రాజకీయంగా కూడా ఈ ప్రాజెక్టు పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇది కేవలం మూసీ సుందరీకరణ ప్రాజెక్టు మాత్రమే కాదని, దీని వెనుక రియల్ ఎస్టేట్ వ్యాపార ప్రయోజనాలు ఉన్నాయంటూ ప్రతిపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ఇంత పెద్ద మొత్తంలో వ్యయమయ్యే ప్రాజెక్టు కు అవసరమైన నిరంతర నిధుల కేటాయింపులను సమకూర్చడం కూడా ప్రభుత్వానికి ఆర్థికంగా ఒక సవాలుగా మారింది.

ఈ సవాళ్లను అధిగమించి ప్రాజెక్టు ను విజయవంతం చేయడానికి ప్రభుత్వం తక్షణమే కొన్ని సమర్థవంతమైన చర్యలను చేపట్టాల్సి ఉంది. మొదటగా నది పరివాహక ప్రాంతాల నిర్వాసితులతో నిరంతరం ప్రజాసంప్రదింపులు జరపాలి. వారి ఆందోళనలను వింటూ, వారి అవసరాలకు అనుగుణంగా న్యాయమైన నష్టపరిహారాన్ని మరియు శాశ్వత గృహ వసతిని నిర్ధారించాలి. ప్రాజెక్టు కు సంబంధించిన ప్రతి అంశంలోనూ పారదర్శకతను పాటించడం ద్వారా ప్రతిపక్షాలు చేస్తున్న రియల్ ఎస్టేట్ విమర్శలకు అడ్డుకట్ట వేయవచ్చు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రభుత్వం ప్రతిపాదించిన ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ పరిహార వ్యవస్థను క్షేత్రస్థాయిలో ఎటువంటి అవినీతికి తావులేకుండా అమలు చేయాలి. నిర్వాసితుల తాత్కాలిక అవసరాల కోసం ప్రస్తుతం అందిస్తున్న సహాయానికి అదనంగా రూ.25 వేల తక్షణ ఆర్థిక సహాయాన్ని కేటాయించి వారిలో నమ్మకాన్ని పెంపొందించాలి.

ఆర్థిక వనరుల కొరతను అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు, ఆసియా అభివృద్ధి బ్యాంక్ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుండి తక్కువ వడ్డీకి దీర్ఘకాలిక రుణ సహాయం పొందేలా దౌత్యపరమైన చర్యలు ముమ్మరం చేయాలి. మూసీ నది కేవలం కాంక్రీట్ కట్టడంగా మిగిలిపోకుండా, అందులో ఏడాది పొడవునా 24 గంటల పాటు స్వచ్ఛమైన నీరు పారేలా అత్యాధునిక సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ నిర్మించాలి. నగరంలోని మురుగునీరు నదిలోకి నేరుగా చేరకుండా ఈ ప్లాంట్ల ద్వారా శుద్ధి చేసిన తర్వాతే వదలాలి. ఇటువంటి పర్యావరణ అనుకూల మరియు మానవీయ కోణంతో కూడిన చర్యలను వేగవంతం చేసినప్పుడే మూసీ నదికి నిజమైన పునరుజ్జీవనం లభిస్తుంది. తద్వారా హైదరాబాద్ నగరం అంతర్జాతీయ స్థాయిలో పర్యావరణ హితమైన సుస్థిర నగరంగా అవతరిస్తుంది.

## బృంగి ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించిన ఎంపీ షెట్కార్

**జహీరాబాద్, జూన్ 8 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బృంగి ఇంటర్నేషనల్ పాఠశాలను పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రి చంద్రశేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న జహీరాబాద్ పట్టణంలో ఆధునిక విద్యా విధానాలు పాటిస్తూ జాతీయస్థాయి పాఠశాల నెల కల్పడం అభినందనీయమని పేర్కొన్నారు.





అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. సందర్భంగా పాఠశాలను తిరిగి పరిశీలించి యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బృంగి విద్య సంస్థల సెక్రటరీ ప్రమీల, మున్సిపల్ చైర్మన్లు యూనుస్, అశోక్, ఆత్మ చైర్మన్ రామలింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతరావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, మక్సుద్ పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**జహీరాబాద్, జూన్ 8 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ పట్టణ శివారులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందినట్లు పట్టణ ఎస్సై లవ కుమార్ తెలిపారు. రాయికోడు మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన సోహైల్ అనే యువకుడు జహీరాబాద్ పట్టణానికి శుభకార్యానికి విచ్చేసి తిరుగు ప్రయాణంలో వెళ్తూ బైక్ అదుపుతప్పి డివైడర్ కు ఢీ కొట్టి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. అతడిని వెంటనే జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించిన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారన్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుడు డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగించే వాడన్నారు.

# ‘కొత్త మలుపు’ మూవీ కథలో ఊహించని మలుపులు ఉంటాయి”

## – హీరో ఆకాష్ గోపరాజు



ప్రముఖ గాయని సునీత కుమారుడు ఆకాష్ గోపరాజు హీరోగా నటించిన రెండో చిత్రం ‘కొత్త మలుపు’. దర్శకుడు శివ వరప్రసాద్ కేశనకుర్తి తెరకెక్కించిన ఈ చిత్రం జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. కోనసీమ నేపథ్యంలో రూపొందిన ఈ రొమాంటిక్ లవ్ అండ్ సస్పెన్స్ ఎంటర్‌టైనర్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా హీరో ఆకాష్ మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు. సినిమా విశేషాలు, తన పాత్ర, సింగర్ సునీత సపోర్ట్, కెరీర్ గురించి పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: మీ తొలి చిత్రం ‘సర్కారు నౌకరి’తో పోలిస్తే ‘కొత్త మలుపు’ ఎలా భిన్నంగా ఉంటుంది?

ఆకాష్: ‘సర్కారు నౌకరి’ ఒక పీరియడ్ డ్రామా అయితే, ‘కొత్త మలుపు’ పూర్తిగా భిన్నమైన జానర్‌లో రూపొందింది. ఇది కోనసీమ బ్యాక్‌డ్రాప్‌లో సాగే విలేజ్ రొమాంటిక్ లవ్ అండ్ సస్పెన్స్ ఎంటర్‌టైనర్. లవ్, కామెడీ, ఎమోషన్స్‌తో పాటు కథను ముందుకు నడిపే ఆసక్తికరమైన సస్పెన్స్ కూడా ఉంటుంది. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని నమ్ముతున్నాను. కథకు తగినట్టే ప్రముఖ దర్శకులు ఏ కోదండరామిరెడ్డి గారు సినిమాకు ఈ టైటిల్ సూచించారు.

ప్రశ్న: సినిమాలో మీ పాత్ర ఎలా ఉండబోతోంది?

ఆకాష్: ఈ సినిమాలో నా పాత్ర చాలా ఎనర్జిటిక్‌గా ఉంటుంది. నేటి యువత ఆలోచనలు, వారి భావోద్వేగాలకు దగ్గరగా ఉండే పాత్ర ఇది. నటన పరంగా కూడా మొదటి సినిమాతో పోలిస్తే మరింత మెరుగ్గా కనిపించేందుకు ప్రయత్నించాను. బాడీ లాంగ్వేజ్, ఎక్స్‌ప్రెషన్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాను. సీనియర్‌ల సలహాలతో, మా అమ్మ సూచనలతో నా ఫర్మార్మెన్స్, యాక్టింగ్ స్కిల్స్ చాలా నేర్చుకున్నాను.

ప్రశ్న: ఈ కథలో మిమ్మల్ని ఎక్కువగా ఆకట్టుకున్న అంశం ఏది?

ఆకాష్: దర్శకుడు శివ వరప్రసాద్ గారు కథ చెప్పినప్పుడు అందులోని ట్విస్టులు నన్ను బాగా ఆకట్టుకున్నాయి. నేను ఎలా అయితే సరదాగా సాగిపోయే పాత్ర ఉండాలో అచ్చం అలాంటి పాత్రతో కూడిన సబ్జెక్టును డైరెక్టర్ గారు నాకు చెప్పగానే నాకు బాగా నచ్చింది. ఇక టైటిల్‌కు తగ్గట్టే కథలో వచ్చే మలుపులు ప్రేక్షకులు ఊహించలేరు. కోనసీమ అందాలను అందంగా చూపిస్తూ, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కథను చాలా ఆసక్తికరంగా తెరకెక్కించారు.

ప్రశ్న: మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ మద్దతు లభించడం ఎంతవరకు ఉపయోగపడింది?

ఆకాష్: మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ మా సినిమాకు చాలా పెద్ద బలం. ఇలాంటి దిగ్గజ సంస్థ మా సినిమాను విడుదల చేయడం వల్ల ప్రేక్షకుల్లో మరింత నమ్మకం పెరిగింది. కంటెంట్‌పై విశ్వాసంతోనే వారు ముందుకు వచ్చారు. దీని వల్ల సినిమా మరింత మందికి చేరుతుందని భావిస్తున్నాం.

ప్రశ్న: హీరోయిన్ భైరవి అర్ధ్యాతో మీ కెమిస్ట్రీ గురించి చెప్పండి?

ఆకాష్: సినిమాలో మేమిద్దరం బావ-మరదళ్లుగా కనిపిస్తాం. పల్లెటూరి నేపథ్యంలో సాగే మా పాత్రల మధ్య వచ్చే ప్రేమ, సరదా గొడవలు, ఫన్నీ సన్నివేశాలు ప్రేక్షకులను బాగా అలరిస్తాయి. మా జోడీ తెరపై చాలా ఫ్రెష్‌గా కనిపిస్తుందని దర్శకుడు కూడా చెప్పారు.

ప్రశ్న: సినిమా చూసిన తర్వాత మీ అమ్మ సునీత గారి స్పందన ఎలా ఉంది?

ఆకాష్: అమ్మ సినిమా చూసి చాలా సంతోషించింది. సినిమా అవుట్‌పుట్ చాలా బాగుందని, ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందని చెప్పింది. నా కెరీర్ విషయంలో కథల ఎంపికలో నాకు పూర్తి స్వేచ్ఛ ఇస్తుంది. అయితే ఎప్పుడూ నా వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో కూడా ఆమె మాకు ఎంతో సపోర్ట్ చేస్తున్నారు.

ప్రశ్న: సినిమా నిర్మాణ విలువలు, ప్రొడక్షన్ గురించి మీరు ఏమి చెబుతారు?

ఆకాష్: ఈ సినిమా విషయంలో నిర్మాత తాటి బాలకృష్ణ గారు ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారు. కథకు ఏది అవసరమో అది అందించాలనే దృక్పథంతో ముందుకు వెళ్లారు. కోనసీమలోని అందమైన లొకేషన్లను సహజత్వానికి దగ్గరగా, గ్రాండ్‌గా చూపించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. చిన్న సినిమాగా కాకుండా, ప్రతి ఫ్రేమ్‌లో ఒక మంచి క్వాలిటీ కనిపించేలా ప్రొడక్షన్ విలువలను మెయింటైన్ చేశారు. నటీనటులు, టెక్నీషియన్స్ అందరికీ పూర్తి సహకారం అందిస్తూ సినిమా కోసం ఎంతో ప్యాషన్‌తో పనిచేశారు. ఆయన సపోర్ట్ వల్లే మేమంతా చాలా కంఫర్ట్‌గా పని చేయగలిగాం. ప్రేక్షకులు సినిమా చూస్తే ఆ క్వాలిటీ, నిర్మాణ విలువలు ఖచ్చితంగా కనిపిస్తాయి.

ప్రశ్న: చిత్రంలోని ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల గురించి చెప్పండి?

ఆకాష్: రఘుబాబు గారు, పృథ్వీరాజ్ గారు, ప్రభావతి గారు వంటి సీనియర్ నటులు కీలక పాత్రలు పోషించారు. వారి అనుభవం మాకు చాలా ఉపయోగపడింది. నిర్మాత తాటి బాలకృష్ణ గారు ఎక్కడా రాజీ పడకుండా చిత్రాన్ని నిర్మించారు. అలాగే సంగీత దర్శకుడు యశ్వంత్ నాగ్ అద్భుతమైన సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు.

ప్రశ్న: జూన్ 12న విడుదల కానున్న ‘కొత్త మలుపు’ గురించి ప్రేక్షకులకు ఏమి చెప్పాలనుకుంటున్నారు?

ఆకాష్: ‘కొత్త మలుపు’ ఒక ప్యూర్ ఫ్యామిలీ, లవ్ అండ్ సస్పెన్స్ ఎంటర్‌టైనర్. పల్లెటూరి అందాలు, ప్రేమ, నవ్వులు, ఎమోషన్స్, సస్పెన్స్ అన్నీ కలగలిపిన చిత్రం. మేమంతా ఎంతో ఇష్టపడి, కష్టపడి చేసిన ఈ సినిమాను జూన్ 12న థియేటర్లలో విడుదల చేస్తున్నాం. ప్రేక్షకులు థియేటర్లకు వచ్చి సినిమా చూసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను.

తొలి చిత్రం ‘సర్కారు నౌకరి’తో హీరోగా పరిచయమైన ఆకాష్ గోపరాజు, ఇప్పుడు ‘కొత్త మలుపు’తో మరో విభిన్నమైన కథతో ప్రేక్షకుల వస్తున్న నేపథ్యంలో ఈ సినిమాపై తెలుగు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. కోనసీమ నేపథ్యం, రొమాన్స్, సస్పెన్స్, ఫ్యామిలీ ఎమోషన్స్ కలగలిసిన ఈ చిత్రం జూన్ 12న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమాపై చిత్రబృందం పూర్తి నమ్మకంతో ఉంది.

# శ్రీకాంత్ లాంచ్ చేసిన ‘ఒక కోర్టు కేస్’ మూవీ టీజర్



ప్రేమ, విరహం, మోసం వంటి అంశాల చుట్టూ ఇప్పటికే టాలీవుడ్‌లో ఎన్నో సినిమాలు వచ్చినప్పటికీ, ప్రేమలో మోసపోయిన ఓ యువకుడు తనకు జరిగిన అన్యాయానికి న్యాయం కోరుతూ కోర్టును ఆశ్రయించడం అనే వినూత్న కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రం ‘ఒక కోర్టు కేస్’. ఓపెన్ ఐస్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నాగేష్ పూడి, ముకేష్ పూడి సమర్పణలో, అండమాన్‌కు చెందిన యువ దర్శకుడు గణేష్ పూడి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తూ స్వయంగా దర్శకత్వం వహించి నిర్మించిన ఈ చిత్ర టీజర్‌ను ప్రముఖ హీరో శ్రీకాంత్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. “టీజర్ చాలా ఆసక్తికరంగా ఉంది. ప్రస్తుతం యువతకు దగ్గరగా ఉండే అంశాన్ని దర్శకుడు కొత్త కోణంలో చూపించే ప్రయత్నం చేశారు. ప్రేమలో జరిగే సంఘటనలను లీగల్ డ్రామాగా మలచడం ఆసక్తికరంగా అనిపించింది. టీజర్‌లో ప్రతి షాట్ ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచేలా ఉంది. గణేష్ పూడి, చిత్ర యూనిట్‌కు నా అభినందనలు. సినిమా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను” అని అన్నారు.దర్శకుడు, నిర్మాత గణేష్ పూడి మాట్లాడుతూ.. “మా సినిమా టీజర్‌ను శ్రీకాంత్ గారు విడుదల చేసి, చిత్ర బృందాన్ని అభినందించడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ‘ప్రతి ప్రేమికుడికి తన ప్రేమ కోసం పోరాడే హక్కు ఉంది’ అనే క్యాప్షన్‌తో విడుదల చేసిన టీజర్‌కు ఇప్పటికే అద్భుతమైన స్పందన లభిస్తోంది. ప్రేమలో మోసపోయిన వ్యక్తి న్యాయం కోసం చేసే పోరాటాన్ని వినోదాత్మకంగా, భావోద్వేగాలతో కూడిన లీగల్ డ్రామాగా తెరకెక్కించాం. ఈ సినిమా ప్రధానంగా బ్రేకప్ తర్వాత జరిగే ప్రతీకారం (ఖనీబబి ఃతీవజీనిబీజు ఖీవబిజీశ్రీతిజీబితినీని) అనే అంశాన్ని కూడా చూపిస్తుంది. ప్రేక్షకులకు ఇది కొత్త అనుభూతిని అందిస్తుందనే నమ్మకం ఉంది” అని తెలిపారు.హీరో సూర్యాన్ష్ మాట్లాడుతూ.. “‘ఒక కోర్టు కేస్’ నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన సినిమా. ప్రేమలో మోసపోయిన ఓ యువకుడు తన ప్రేమ కోసం, తనకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా న్యాయం కోసం చేసే పోరాటం ఈ చిత్రంలో ప్రధానాంశం. దర్శకుడు గణేష్ పూడి గారు కథను చాలా కొత్తగా తీర్చిదిద్దారు. టీజర్‌కు వస్తున్న స్పందన మాకు ఎంతో ఉత్సాహాన్నిస్తోంది. జూలై 17న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న మా సినిమాను అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను” అని అన్నారు.హీరోయిన్ తనిషా మిశ్రా మాట్లాడుతూ.. “ఈ సినిమాలో నాకు చాలా ప్రాధాన్యమైన పాత్ర దక్కింది. ప్రేమ, భావోద్వేగాలు, సంఘర్షణలతో కూడిన నా పాత్ర ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది. కథ విన్నప్పుడే ఇది సాధారణ ప్రేమకథ కాదని అర్థమైంది. దర్శకుడు గణేష్ పూడి గారు ప్రతి పాత్రను ఎంతో బలంగా మలిచారు. టీజర్‌కు లభిస్తున్న ఆదరణ ఎంతో ఆనందంగా ఉంది. ప్రేక్షకులు సినిమాను కూడా ఆదరిస్తారని ఆశిస్తున్నాను” అని తెలిపారు.ఈ చిత్రంలో హీరో సూర్యాన్ష్, హీరోయిన్ తనిషా మిశ్రాతో పాటు సీనియర్ నటులు థర్టీ ఇయర్స్ పృథ్వి, సత్యకృష్ణ, దయానంద్, ముక్తార్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.ప్రేమలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించే ఈ వినూత్న లీగల్ లవ్ డ్రామా 2026 జూలై 17న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## విజయ్ ఆంటోని ‘వంద దేవుళ్ళు’ ట్రైలర్‌ను రిలీజ్ చేసిన మెగా ప్రొడ్యూసర్ నిహారిక కొణిదెల

విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో.. సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజనేయులు జవ్వాజి నిర్మించిన చిత్రం ‘వంద దేవుళ్ళు’. ఈ మూవీని జూన్ 19న విడుదల చేయబోతోన్నారు. ఈ సినిమాలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్, పాటలు, పోస్టర్లు ఆడియెన్స్‌లో అంచనాల్ని పెంచేశాయి. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మెగా ప్రొడ్యూసర్ నిహారిక కొణిదెల సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేశారు.

‘ఈ లోకంలో ప్రాణాలతో పుట్టిన అందరికీ కనీస అవసరాలుంటాయి.. తినడం, నిద్రపోవడం, తోడు వెతుక్కోవడం’ అనే డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. ఆ తరువాత వచ్చిన హీరో, హీరోయిన్ల ప్రేమ సన్నివేశాలు ఎంతో రిఫ్రెషింగ్‌గా అనిపించాయి. ఇక ఈ కథలో భార్యాభర్తల బంధం, తల్లీకొడుకుల అనుబంధాన్ని గొప్పగా చూపించినట్టు కనిపిస్తోంది. అన్ని రకాల ఎలిమెంట్స్‌ను జోడించిన ఈ కథను అద్భుతంగా మలిచినట్టు అనిపిస్తోంది. యాక్షన్స్, విజువల్స్, బీజీఎం ఇలా అన్నీ కూడా ట్రైలర్‌లో హైలెట్ అవుతున్నాయి.

×నిహారిక కొణిదెల గారు ట్రైలర్ పై,× “వంద దేవుళ్ళు’ ట్రైలర్ రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. స్వాసిక గారు అద్భుతంగా కనిపిస్తున్నారు. పాత్రకు న్యాయం చేసినట్టుగా అనిపిస్తోంది. ఇలాంటి ఓ హృద్యమైన కథతో వస్తోన్న శశి గారికి ఆల్ ది బెస్ట్. విజయ్ ఆంటోనీ

# ఘనంగా ‘ఐ యామ్ హ్యాండ్సమ్’ మూవీ ట్రైలర్ లాంచ్



తండ్రి-కొడుకుల అనుబంధం, త్యాగం, ప్రేమ, భావోద్వేగాల నేపథ్యంలో రూపొందిన హృదయాన్ని హత్తుకునే చిత్రం ‘ఐ యామ్ హ్యాండ్సమ్’ (ాతినిఇవ 2009). దుర్గా దేవ్ నాయుడు హీరోగా నటిస్తూ స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు నిర్వహించిన ఈ చిత్రాన్ని ఐ ఫిలిమ్స్ బ్యానర్ పై, మహేష్ గుడారు సమర్పణలో కేదార్‌నాథ్ నిర్మించారు. అన్విష కథానాయికగా నటించిన ఈ చిత్రం జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో చిత్ర ట్రైలర్ లాంచ్, ప్రీ-రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర బృందాన్ని అభినందించారు.

ముఖ్య అతిథి కేఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, “సినిమా విజయానికి అసలు బలం కంటెంట్. మంచి కథ, బలమైన భావోద్వేగాలు ఉన్న సినిమాలు ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోతాయి. దుర్గా దేవ్ నాయుడు నటుడిగా, దర్శకుడిగా ఒకేసారి బాధ్యతలు నిర్వర్తిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కించడం అభినందనీయం. ఆయనలో ఉన్న ప్రతిభ ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తుంది. సినీ పరిశ్రమలో టాలెంట్‌కు ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను” అన్నారు.

దర్శకుడు, హీరో దుర్గా దేవ్ నాయుడు మాట్లాడుతూ, “నేను ఏలూరుకు చెందినవాడిని. మా నాన్న అరటిపండ్ల వ్యాపారి. చిన్న పట్టణం నుంచి వచ్చి ఈ రోజు ఇక్కడ నిలబడటం నాకు ఎంతో ఆనందంగా ఉంది. అందుకే నేను నాకు నేనే స్టార్ అని గర్వంగా చెప్పుకుంటాను. ప్రేక్షకులందరికీ నచ్చే సినిమా తీశాను. ఒకవేళ నచ్చకపోతే ఇంకా మంచి సినిమా తీస్తాను అని నిజాయితీగా చెబుతున్నాను. ఈ సినిమాపై నాకు పూర్తి నమ్మకం ఉంది. చిత్ర యూనిట్‌లోని ప్రతి ఒక్కరూ ప్రాణం పెట్టి పనిచేశారు. డబ్బుల గురించి ఆలోచించకుండా సినిమా కోసం కష్టపడ్డారు. నిర్మాత కేదార్‌నాథ్ గారు, కేఎల్ దామోదర్ ప్రసాద్ గారు ఎంతో సహకారం అందించారు. తెలుగు ప్రేక్షకులతో పాటు మంచి కంటెంట్ కోసం ఎదురుచూసే ప్రతి సినీ ప్రేమికుడికి ఈ సినిమా తప్పకుండా నచ్చుతుంది” అన్నారు.

నిర్మాత కేదార్‌నాథ్ మాట్లాడుతూ, “మంచి కథను నమ్మి ఈ సినిమాను నిర్మించాం. తండ్రి-కొడుకుల మధ్య ఉన్న బంధాన్ని హృదయానికి హత్తుకునేలా దర్శకుడు దుర్గా దేవ్ నాయుడు తెరకెక్కించారు. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ భావోద్వేగానికి లోనవుతారు. మా యూనిట్ అంతా ఎంతో అంకితభావంతో పనిచేసింది. జూన్ 12న విడుదల కానున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాను” అన్నారు.

సంగీత దర్శకుడు ఎన్.ఎస్. ప్రసూ మాట్లాడుతూ, “ఈ చిత్రానికి సంగీతం అందించడం సంతోషంగా ఉంది. కథలోని భావోద్వేగాలకు తగ్గట్టుగా సంగీతాన్ని అందించాం. పాటలు, నేపథ్య సంగీతం ప్రేక్షకులకు బాగా నచ్చుతాయని నమ్ముతున్నాను. ఈ సినిమా ద్వారా మా అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను” అన్నారు.

హీరోయిన్ అన్విష మాట్లాడుతూ, “మా సినిమాను సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. కథ వినగానే చాలా బాగా నచ్చింది. ఇందులో బలమైన భావోద్వేగాలు ఉన్నాయి. సినిమా పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం అప్పుడే కలిగింది. ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడు, నిర్మాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు” అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విడుదల చేసిన ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. పల్లెటూరి నేపథ్యం, కుటుంబ భావోద్వేగాలు, తండ్రి-కొడుకుల మధ్య సాగే అనుబంధం, జీవితంలో ఎదురయ్యే సవాళ్లు, హృదయాన్ని తాకే సన్నివేశాలతో ట్రైలర్ ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా హీరో దుర్గా దేవ్ నాయుడు పాత్ర, భావోద్వేగ సన్నివేశాలు సినిమాపై అంచనాలను మరింత పెంచాయి.

ట్రైలర్ విడుదల అనంతరం చిత్ర బృందం మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించింది. విలేకరులు అడిగిన ప్రశ్నలకు దర్శకుడు దుర్గా దేవ్ నాయుడు, నిర్మాత కేదార్‌నాథ్, సాంకేతిక నిపుణులు సమాధానాలు ఇచ్చారు. సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చిందని, ముఖ్యంగా చివరి 45 నిమిషాలు ప్రతి ప్రేక్షకుడిని భావోద్వేగానికి గురి చేస్తాయని, థియేటర్ల నుంచి తృప్తిగా బయటకు వస్తారని వారు తెలిపారు. ‘ఐ యామ్ హ్యాండ్సమ్’ కుటుంబ బంధాలు, త్యాగం, ప్రేమ, భావోద్వేగాల సమ్మేళనంగా ప్రేక్షకులను అలరించేందుకు జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com